



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక






సంపుటి: 3 సంచిక: 252, పేజీలు - 09

బుధవారం, డిసెంబర్ 20, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# ప్రధాని అభ్యర్థిగా ఖర్గే



### - మమత, కేజ్రీవాల్ మద్దతు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రతిపక్ష కూటమి ఇండియా నాలుగో సమావేశం దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతోంది. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు తదితర అంశాలను చర్చిస్తున్నారు. ఇదే సమయంలో కూటమి ప్రధాని అభ్యర్థిగా ఎవరు ఉండాలనే దానిపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. కూటమి పీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేరును పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రతిపాదించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కానీ, దీనిని ఖర్గే సున్నితంగా

6లో ▶

# ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఆటో డ్రైవర్లకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని.. కొంచెం ఓపిక పట్టాలని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణం శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే.. మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఉపాధి కోల్పోయామంటూ ఆటో డ్రైవర్లు బాధపడుతున్నారు. కొందరైతే బాధతో కన్నీళ్లు కూడా పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు కూడా దిగారు. ఈ నేపథ్యంలోనే.. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఉపశమనం కలిగించే ముచ్చట వినిపించింది. ఆటో డ్రైవర్లకు కచ్చితంగా న్యాయం చేస్తామని.. అప్పటి వరకు కొంచెం ఓపిక పట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాభవన్‌లో

6లో ▶

# వైజాగ్ స్టీల్‌పై కేంద్రం గుడ్ న్యూస్

### - ఆ తర్వాతే ప్రైవేటీకరణ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల వేళ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై భారీ ఊరట లభించింది. ఇన్నాళ్లూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియ ప్రారంభించామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇది ఆగదని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా దీన్ని ఏడాదిలోగా పూర్తి చేస్తామని చెబుతూ వచ్చిన కేంద్రం.. ఇవాళ మాత్రం కాస్త మెత్తబడినట్లు కనిపిస్తోంది. తాజాగా పార్లమెంట్ లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై స్పందిస్తూ కీలక సమాచారం ఇచ్చింది. దీంతో కార్మికుల ఆందోళన కొంతమేర ఫలించినట్లే కనిపిస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై విస్తృత సంప్రదింపుల తర్వాతే ముందుకెళ్తామని కేంద్రం ఇవాళ స్పష్టత ఇచ్చింది. ఉద్యోగులు, కార్మికుల ఆందోళన వల్లే ప్రైవేటీకరణ ఆలస్యమవుతోందా అని పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆర్థిక శాఖ సహాయమంత్రి భగవత్ కరాడే సమాధానం ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ వ్యూహాత్మక విక్రయానికి ఇందులో భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపాకే ఆసక్తి వ్యక్తీకరణలను ఆహ్వానిస్తామని కూడా వెల్లడించారు. 2021 జనవరిలోనే వైజాగ్ స్టీల్ ప్లాంట్ విక్రయానికి కేంద్ర కేబినెట్ సూత్రప్రాయ

6లో ▶

# కాంగ్రెస్‌తో ఫైట్‌కు కేటీఆర్ సై



### వైరల్ వీడియో షేర్ చేసిన కేటీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమితో ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ అధికార కాంగ్రెస్‌తో సమరానికి సై అంటోంది. అసెంబ్లీ తొలి సమావేశంలోనే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తన ప్రసంగంలో దూకుడు ప్రదర్శించారు. గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే క్రమంలో అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. తమకు 57 మంది బలం ఉందని, మీకు 65 మంది ఉన్నారని, ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని చిన్న జలక్ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే దీనికి సీఎం రేవంత్ దీటుగా సమాధానం ఇచ్చారు. మరోవైపు ప్రభుత్వం బీఆర్ఎస్ చేసిన విధ్వంసాన్ని తెలంగాణ ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది ఇందులో భాగంగా డిసెంబర్ 20న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సమరానికి సై అంటోంది. ఇక తమ వైపు నుంచి కూడా ఆట మొదలు పెట్టబోతోంది.

### కర్ణాటక సీఎం వ్యాఖ్యలు వైరల్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి తాజాగా చేసిన షేర్ చేసిన ట్వీట్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఎన్నికల్లో ఓట్ల కోసం ఏదో అన్నాం అనుకోండి. అది ఇస్తాం ఇది ఇస్తాం అంటాం. అంత మాత్రాన అన్నీ ఫ్రీ గా ఇవ్వాలా? మాకు ఇవ్వాలనే ఉంది. అయితే డబ్బులు లేవు. ఎక్కడి నుంచి వస్తాయి డబ్బులు అంటూ కర్ణాటక అసెంబ్లీలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు ఈ వీడియోలో ఉన్నాయి.

### కాంగ్రెస్‌పై కేటీఆర్ కామెంట్స్

ఈ వీడియోని షేర్ చేసిన కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ భవిష్యత్తు కూడా ఇలాగే ఉండోతోందా? అంటూ ప్రశ్నించారు. సాధ్యంకాని కపట వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. ఏమాత్రం

6లో ▶

## పార్లమెంట్ చరిత్రలో తొలిసారి

# 141 మంది ఎంపీల సస్పెన్షన్

- డిసెంబరు 13న లోక్‌సభలోకి చొరబడిన దుండగులు
- స్మోక్ స్ప్రే ఘటనపై చర్చకు పట్టుబట్టిన విపక్షాలు
- స్పీకర్ ఆదేశాలు ధిక్కరించారని ఎంపీల సస్పెన్షన్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** గతవారం లోక్‌సభలో చోటుచేసుకున్న చొరబాటు ఘటన పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. భద్రతా వైఫల్యంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలంటూ విపక్షాలు పట్టుబడుతూ కార్యకలాపాలను అడ్డుకుంటున్నాయి. దీంతో ప్రతిపక్షాలపై సస్పెన్షన్ల పర్వం కొనసాగుతోంది. మంగళవారం మరో 49 మంది విపక్ష ఎంపీలను స్పీకర్ సస్పెండ్ చేశారు. ఈ సమావేశాల పూర్తయ్యే వరకూ ఇది అమల్లో ఉంటుందని వెల్లడించారు. దీంతో ఇప్పటి వరకూ సస్పెన్షన్‌కు గురైన ప్రతిపక్ష ఎంపీల సంఖ్య 141కి చేరింది. పార్లమెంట్ చరిత్రలోనే ఇంత పెద్ద సంఖ్యలో ఎంపీలను సస్పెండ్ చేయడం ఇదే మొదటిసారి. స్పీకర్ ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తీర్మానం ప్రవేశపెట్టగా మూజువాణీ ఓటుతో లోక్‌సభ దీనిని ఆమోదించింది. అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ ఎంపీలను సస్పెండ్ చేసినట్టు తెలిపారు.

6లో ▶

# వైఎస్ఆర్‌సీపీలో టిక్కెట్ల కౌన్సెలింగ్

### - క్యాంప్ ఆఫీస్‌కు క్యూ కట్టిన మంత్రులు, ఎమ్మెల్యేలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీలో అభ్యర్థుల మార్పులు చేర్పులపై భారీ కసరత్తు కొనసాగుతుంది. టికెట్ ఇవ్వలేని వాళ్లకు వైసీపీ అధినేత జగన్ క్లారిటీ ఇస్తున్నారు. ఇప్పటికే 11 సెగ్మెంట్లల్లో మార్పులు చేర్పులు జరిగాయి. స్థాన చలనం పొందిన వారిలో మంత్రులు, మాజీ మంత్రులు ఉన్నారు. మద్దాలిగిరి, టీజేఆర్ సుధాకర్ బాబు, తిప్పల నాగిరెడ్డి వచ్చే ఎన్నికల్లో నో టిక్కెట్ అని వైసీపీ తెలిపింది. ఇక రెండో విడతలో భాగంగా కసరత్తులోనూ భారీగా మార్పులు చేర్పులు ఉండనున్నాయి. తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల్లో పలువురి వైసీపీ సిట్టింగులకు వచ్చే ఎన్నికల్లో అవకాశం రాకపోవచ్చు ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా, అనంత జిల్లాల్లో మార్పులపై రెండో విడత కసరత్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు క్యాంప్ ఆఫీసుకు 30–35 మంది ప్రజా ప్రతినిధులు క్యూ కట్టారు. అలాగే, పలువురు ఎంపీలకు ఎమ్మెల్యేలుగా సీఎం జగన్ అవకాశం

6లో ▶

## న్యూఇయర్ వేడుకలపై

# కఠిన ఆంక్షలు

6లో ▶






## తెలంగాణలో 20 మంది

# ఐపీఎస్‌ల బదిలీ

- డీజీపీగా రవి గుప్తాకు పూర్తి స్థాయి బాధ్యతలు
- అంజనీకుమార్, సీవీ ఆనంద్‌కు కీలక పోస్టులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బదిలీల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లకు స్థాన చలనం కల్పించిన రేవంత్ సర్కార్ ఇప్పుడు మరో 20 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ బదిలీల్లో వేటు పడిన మాజీ డీజీపీ అంజనీ కుమార్,

6లో ▶

# ఢిల్లీలో కొత్త తెలంగాణ భవన్

### - ఉమ్మడి ఆస్తుల విభజనపై ఢిల్లీలో రేవంత్ చర్చలు

**న్యూఢిల్లీ/ హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీలో తెలంగాణ భవన్, ఆంధ్రప్రదేశ్ భవన్ ఆస్తుల విభజన, నూతన తెలంగాణ భవన్ నిర్మాణ విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఉమ్మడి ఆస్తుల్లో తెలంగాణ వాటా, నూతన భవనాల నిర్మాణంపై తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, తెలంగాణ భవన్ ఓఎస్డి సంజయ్ జాజులతో ముఖ్యమంత్రి చర్చించారు.

**కేంద్రం ప్రతిపాదించిన ఆస్తుల పంపకానికి అంగీకారం తెలిపే అవకాశం**

ఢిల్లీలోని తెలంగాణ భవన్

6లో ▶



# శిల్పారామంలో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోని శిల్పారామం లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా చేనేత హస్త కళా ఉత్పత్తులు మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. శ్రీకాళహస్తి చెక్కాణం విగ్రహాలు, ఆర్టిఫిషల్ జ్యువలరీ, మెటల్ క్రాఫ్ట్స్, చిన్న పిల్లలకు పట్టు ఫ్రాక్స్, పట్టు లంగాలు, బెడ్‌షీట్స్,రజాయి,లేఅథర్ చెప్పులు,ముత్యాల హారాలు, వివిధ రాష్ట్రాలకి చెందిన చీరలు మరెన్నో ఆకట్టుకున్నవి. ఈరోజు సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా,జ్యోతి రెడ్డి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన అర్చన మిశ్ర తన శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ఉపాధి కల్పిస్తున్న రోజ్ గోల్డ్ బ్యూటీ పార్లర్

**తక్కువ సమయంలో అధిక సంపాదన**

**నిరుద్యోగ యువతులు, గృహిణులకు మంచి అవకాశం**

**తెలంగాణ వ్యాప్తంగా 57 బ్యూటీ పార్లర్ బ్రాంచ్ లు**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రోజ్ గోల్డ్ బ్యూటీ పార్లర్ బ్రాంచ్ కమ్ స్టోర్ లలో యువతులు, గృహిణులకు ఉపాధి కల్పిస్తూ తక్కువ సమయంలోనే ఎక్కువ సంపాదన దిశగా పనిచేస్తున్నాయని రోజ్ గోల్డ్ బ్యూటీ పార్లర్ కమ్ స్టోర్ల సీఈవో ప్రదీప్, డైరెక్టర్ సమినాలు కంపెనీ నడుపుతూ ఉపాడియాందిస్తున్నా రు. సంవత్సరం నుంచి తెలంగాణ వ్యాప్తంగా నడుపుతున్న 57 బ్యూటీ పార్లర్ బ్రాంచ్ ల యజమానులు ఉత్సాహంగా పనిచేస్తూ సంపాదనే ధ్యేయంగా ముందుకు వెళు న్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో కొత్త బ్రాంచ్ లు ప్రారంభించాలనుకుంటున్నాం ఆసక్తిగల నిరుద్యోగ యువతులు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువతులు, గృహిణులకు ఉపాధి కల్పించి అండగా ఉండాలన్న సంకల్పంతో మహిళల కోసం రోజ్ గోల్డ్ బ్యూటీ పార్లర్ లు, స్టోర్స్ కంపెనీ స్థాపించడం జరిగిందన్నారు. బ్యూటీ పార్లర్ లో ఎలాంటి టార్గెట్ ఉండకుండా బ్రాంచ్ లకు నెలకు 35 వేల చొప్పున జీతం కంపెనీ చెల్లిస్తుంది. బ్రాంచ్ కు సంబంధించిన కాస్మోటిక్ సామాగ్రి యాజమాన్యమే భరిస్తుంది. పార్లర్ నడిపే బ్రాంచ్ ల మహిళలు కస్టమర్లతో మర్యాదపూర్వకంగా మాట్లాడి ఫ్రెండ్లీగా ఉండి పని చేయటమే కంపెనీ లక్ష్యమన్నారు. నిరుద్యోగ యువతులు, గృహిణులకు ఇది మంచి అవకాశం గా సద్వినియోగం చేసుకొని వారి జీవితానికి బాటలు వేసుకోవాలన్నారు. కొత్త బ్రాంచ్ ల కోసం సలహాల కోసం సెల్: 7569786570,7997183349 ఫోన్ చేయగలరు.

# ఘనంగా రేణుకా మాతా అభిషేకం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం అమ్మ దర్శనం సకల పాప హరణం అంటు మాతా ఆలయానికి భక్తులు పోటేత్తారు. తిమ్మన్నగారి శిల్ప అనిల్, కుమార్, స్వర్గీయ శ్రీనివాస్ పుష్ప ల కుమారుడు సాకేత్,శోభ రత్నయ్య, శకుంతల శివకుమార్, సద్గుణ లలిత్, ధనలక్ష్మి రవీందర్ దంపతులు అమ్మను నమ్ముకుని చేసినపనులు సత్ఫలితాలనుస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవము అనంతరం 54 వ మంగళవారం నాడు తిమ్మన్నగారి శిల్ప అనిల్ కుమార్,స్వర్గీయ తిమ్మన్న గారి శ్రీనివాస్ పుష్ప దంపతుల కుమారుడు సాకేత్ ల చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన వితరణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ,ఎంపీడీఓ గణేష్ రెడ్డి, సర్పంచ్ ఉమా రాజగౌడ్ ,ఎంపీటీసీ అరుణకృష్ణగౌడ్ ,ప్రభాకర్, రామకృష్ణ గౌడ్, సొసైటీ చైర్మన్ మనోహర్, లక్ష్మి నారాయణ గౌడ్ , పాపగౌడ్ ,చిన్న రాములు, యాదగౌడ్,దశరథ, ఆంజనేయులు ,సత్యనారాయణ ,శ్రీనివాస్ గౌడ్ , భాస్కర్, సంతోష్ ఛత్రపతి శివాజి యూత్, సంఘం మిత్ర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు పిర్యాదు చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) సీఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తో కలిసి జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మీన్ భాష కు ఫిర్యాదు చేశారు. రైస్ మిల్లర్లు నిర్దేశిత సీఎంఆర్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. యాసంగికి సంబంధించి 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్ల వద్ద ఉందన్నారు. విజిలెన్స్ విచారణ చేపట్టి మిల్లర్లపై చర్యలు తసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ వెంట కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు ఉన్నారు.

# జెసిబి తో ఇల్లును ధ్వంసం ఫారెస్ట్ అధికారులు

**రోడ్డున పడ్డ బాధితులు..!!**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) అడవిలో ఇల్లు కట్టారని ఫారెస్ట్ అధికారిని రాజమణి జెసిబి తో ఇల్లును ధ్వంసం చేశారు. ఈ సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెలమకన్న గ్రామపంచాయతీ అచ్చన్న పల్లి తండాలో సోమవారం చోటుచేస్తుంది. బాధితుడు తెలిపిన ప్రకారం తండాకు చెందిన బోడ రాజేందర్ 8 సంవత్సరాల క్రితం పూరి గుడిసె ఉండేది. అప్పుచేసి కూలీ పని చేస్తూ ఉండటానికి ఇటుక గోడలతో ఐదు సంవత్సరాల క్రితం బేస్మెట్ నిర్మించి రేకుల ఇల్లు నిర్మించుకున్నాడు. రెండు సంవత్సరాలుగా నిర్మించిన ఇల్లుకు ఇంటి పన్ను రసీదులు కూడా కడుతూ కాలం వెళ్ళదీస్తున్నాడు. తండాలో మరో రెండు ఇండ్లతోపాటు పక్కనే ప్రభుత్వ పాఠశాల ఉంది. పాఠశాల పక్కన తాను నిర్మించిన ఇల్లు ఫారెస్ట్ అధికారులు అడవి ప్రాంతంలో ఉందని సోమవారం సాయంత్రం జెసిబి తో సమాచారం ఇవ్వకుండానే ధ్వంసం చేశారు. గత వారం రోజుల క్రితమే డీఎఫ్ ఓ దగ్గరికి బాధితులు వెళ్లి తెలుపగా నాకు ఇల్లు కూలగొట్టే ఉద్దేశం లేదు సంబంధిత లోకల్ అధికారికి విన్నవించుకోవాలని తెలిపాడని బాధితులు తెలిపారు. ఏడు సంవత్సరాల నుంచి ఎవరు ఏమనకపోవడంతో బాధితుడు అదే ఇంట్లో చిన్నపిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఫారెస్ట్ అధికారిని రాజమణి దౌర్జన్యంతోనే సమాచారం లేకుండానే పట్టపగలు వచ్చి ఇల్లును ధ్వంసం చేయటం ఏమిటని బాధితుడు తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుడు కూలి పనిచేస్తేనే ఇంట్లో బుక్కెడు అన్నం తింటారని లేదంటే వస్తువులే అని బాధితుడు ఆవేదన చెందాడు. ఒక్కసారిగా ఇల్లు కూల్చివేయడంతో ఆత్మహత్య దిక్కని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని ఎమ్మెల్యే మదన్ రెడ్డి చెప్పారని లెటర్ కూడా ఇచ్చామని ప్రజావాణిలో సైతం కలెక్టర్ కు చెప్పామని డిఎఫ్ఓ కు కూడా లెటర్ ఇచ్చామన్నారు.పోడు భూముల పట్టాలలో లిస్టులో మా పేరు వచ్చినప్పటికీ తొలగించారని ఆరోపించాడు.20 రోజుల్లో ఇల్లు తొలగించకపోతే స్వయంగా ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇల్లు తొలగిస్తామని చెప్పి వెళ్లారు.

అడవిలో కట్టారని తొలగించాం

### ఫారెస్ట్ అధికారిని రాజమణి

గతంలో తాండాకు చెందిన బోడ రాజేందర్ పూరి గుడిసె ఉండేది రెండుసార్లు అటవీ ప్రాంతంలో ఉందని తొలగించాము. వినకుండా అడవిలోనే బేస్మెంట్ కట్టి గోడలు పెట్టి రేకుల షెడ్డు వేశాడు. ఇల్లుకు ఎలాంటి ఆధారం లేదు. రెండుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ కూడా బాధితుని తీరు మారకపోవడంతో మరో 15 రోజులు గడువు ఇచ్చామని అప్పటి లోపు ఇల్లు తొలగించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

# గాంజా నివారణ కు ప్రతి కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ



జగిత్యాల(ప్రశ్న న్యూస్)జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ , క్రైమ్, ర్యాగింగ్, సైబర్ అబ్యుజ్ అండ్ మిస్యుజ్ అనే అంశాల పై అవగాహణ కార్యక్రమ%శీ% నిర్వహించారు.యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని కావున డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో, ఉన్నత లక్ష్యాల ను సాధించి,ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీ తత్వంతో ఉండాలని చెడు అలవాట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగం లో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టుదలతో ఉన్నత స్థాయి అధిరోహించాలని, ఆ క్రమంలో తప్పుదారులు పట్టకుండా, తల్లిదండ్రులు నమ్మకాన్ని వమ్ముచేయకుండా జీవితంలో కష్టపడి సొంత కాళ్ళ పై నిలబడాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలో యాంటీ డ్రగ్స్ కమిటీ ని ఎర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పీ రంగా రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్లు, డాక్టర్స్ ప్రగతి, సమీర్, ఏ ఓ లు రవీంద్ర సింగ్, సంజీవ్, హెచ్ఈఓ రత్నకర్ రావు, షీ టీమ్ సభ్యులు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ 7శాతం వద్దు

**12 శాతం రిజర్వేషన్ ముద్దు: డాక్టర్ పిడమర్తి రవి**

**మాదిగల అభివృద్ధికి అందరం కృషి చేద్దాం**





న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ ప్రకారం 7% కాకుండా తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12% రిజర్వేషన్ ఇవ్వాలి అని తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు . మంగళవారం న్యూఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కోసం మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి హాజరై మాట్లాడుతూ ప్రధాని మోడీ మాట మార్చకుండా, కమిటీలతో కాలయాపన చేయకుండా ఈ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి,జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ వర్గీకరణ ఉద్యమ%శీ% ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ మాదిగ జనాభా భారీగా పెరిగిందని దానిని దృష్టిలో ఉంచుకొని జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, లేనియెడల మాదిగ సమాజం తీవ్రంగా నష్టపోతుందని పిడమర్తి రవి అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడం ఇంకా ఆలస్యమైతే మాదిగ జాతి తీవ్రంగా నష్టపోతుందని మాదిగలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకోవద్దని హైదరాబాదులో ఇచ్చిన మాట ప్రకారం మోడీ వర్గీకరణ హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్, మేడ్చల్ జిల్లా నాయకులు బొడ్డు శివ,ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ అధ్యక్షులు రాయకంటి రాందాస్,మైస ఉపేందర్,బాబు రావు,సిద్దెల తిరుమలరావు,కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఆదూరి రవి,మేకల మహేష్, తదితరులు పాల్గొన్నారు

# కండక్టర్ కుటుంబానికి అండగా టీఎస్ఆర్టీసీ

**రోడ్డు ప్రమాదంలో మరణించిన కండక్టర్**

**కుటుంబానికి రూ.40లక్షల అందజేత**



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన కండక్టర్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) భరోసా కల్పించింది. బాధిత కుటుంబానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ) సహకారంతో రూ.40 లక్షల ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది సెప్టెంబర్ లో మెదక్ డిపోకు చెందిన కండక్టర్ సీహెచ్. అంజయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. విధులు ముగించుకుని తన స్వగ్రామం నాగపూర్ కి బైక్ పై వెళ్తున్న ఆయనను త్రిబుల్ రైడింగ్ తో దూసుకువచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. మెదక్ జిల్లా హవేలి ఘనాపూర్ లోని టీ టైమ్ వద్ద జరిగిందీ ప్రమాదం. ఈ రోడ్డు ప్రమాదంలో సీహెచ్. అంజయ్యకు తల, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్త స్రావం కావడంతో ఆయన మరణించారు. ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందడంతో బాధిత కండక్టర్ కుటుంబంలో విషాదం అలుముకుంది. ఈ ఆపద సమయంలో యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ బాధిత కుటుంబాన్ని ఆదుకుంది. సిబ్బంది, ఉద్యోగుల సాలరీ అకౌంట్స్‌ను ఇటీవల యూబీఐకి టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మార్చింది. ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉంది. ప్రమాదాలు జరిగిన సమయంలో సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ కింద (ఉద్యోగి వేతనం ప్రకారం) కనీసం రూ.40లక్షలు వరకు యూబీఐ అందజేస్తోంది.హైదరాబాద్ బస్ భవన్ లో మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెదక్ డిపో కండక్టర్ సీహెచ్. అంజయ్య కుటుంబానికి రూ.40 లక్షల విలువైన చెక్కును యూబీఐ అధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అందజేశారు. రూ.40 లక్షల ఆర్థిక సాయం అందించడంపై కండక్టర్ అంజయ్య భార్య మణెమ్మ తో పాటు కుమారుడు సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్ తో ర్యాష్ డ్రైవింగ్ కారణంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించే అంజయ్య మరణించడం బాధకరమని అన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలిచిందని, వారు ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఈ ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు గుర్తు చేశారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే ఆర్థిక ప్రయోజనాలతో కూడిన సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ గా ఉద్యోగుల ఖాతాలను యాజమాన్యం మార్చడం జరిగిందని చెప్పారు. ఈ అవకాశాన్ని కల్పించిన యూబీఐకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఈడీలు ఎస్.కృష్ణకాంత్, పీవీ మునిశేఖర్, పురుషోత్తం, సీపీఎం ఉషాదేవి, యూబీఐ జనరల్ మేనేజర్ కృష్ణన్, సిద్దిపేట రీజినల్ హెడ్ వికాస్, చీఫ్ మేనేజర్ రమేశ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మటవినకుంటే బహిష్కరణ



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో పద్మశాలీలకు వీడీసీ సంఘ బహిష్కరణ విధించింది.రోజు రోజుకు పెరుగుతున్న వీడిసి ఆగడాలకు బ్రేక్ ఎప్పుడు పడుతుందో ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామానికి చెందిన 40 పద్మశాలి కుటుంబాలకు మేము చెప్పిన మాట వినలేదని దుబ్బాక వీడిసి వారు సంఘ బహిష్కరణ విధించారు.దాంతో ఎన్ని రకాలు ప్రయత్నించినా ఎన్ని రకాల అడిగిన వీడీసీ వారు నిరాకరించారు.గ్రామ అభివృద్ధి పేరిట భూమిని పశువులు మేయడానికి తీసుకుందామని అందరూ కలిసి అనుకున్నారు 40 సంవత్సరాల క్రితం నుంచి పట్టా ఉన్న సర్వేనెంబర్ 979 నాలుగు ఎకరాల భూమి బింగి రాజ్యలక్ష్మి పేరట ఉంది అని తెలుసుకొని పట్టాలు అంటు ఏమీ లేదు ఆమెకు ఈ భూమి నీది కాదు అని చెప్పి దానినీ వదిలేసుకోవాలని హుకుం జారీ చేశారు ఇలాంటి అన్యాయం జరుగుతుందని పద్మశాలి 40 కుటుంబాలు ఆమెకు మద్దతుగా నిలబడడంతో ఈ నలభై కుటుంబాలకు కూడా మూడు నాలుగు రోజుల నుంచి సంఘ బహిష్కరణ ఎదుర్కొంటున్నారు. దుకాణంలో కొనడం లేదు వీరికి వేరే దుకాణం వారు అమ్మడం లేదు సహాయ నిరాకరణ విధించి వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న దుబ్బాక.వీడిసి కమిటీ పై చర్య తీసుకోవాలంటూ ధర్పల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ సైదా కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో నూకల సురేష్, గోస్కొండ అశోక్, నిజాంబాద్ రూరల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు తన్నీరు వాసు, ధర్పల్లి మండల పద్మశాలి అధ్యక్షుడు చిలుక రాజు, బాలే శంకర్ ధర్పల్లి, నూకల నరసయ్య, సత్యనారాయణ, నూకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 25 ప్లస్ 2...

# ఇది లెక్క...

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు ఎన్నికల దిశగా స్పీడ్ అందుకున్నాయి. వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థుల మార్పు ఇతరుల బుజ్జగింపులపై దృష్టి పెట్టింది. ఇప్పుడు టీడీపీ, జనసేన కూడా తమ అభ్యర్థుల అంశంపై ఫోకస్ పెట్టారు.తాజాగా జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబు సమావేశమై కీలకాంశాలు చర్చించారు. ఈ భేటీలో టికెట్ల అంశం ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు పొత్తుపై ప్రకటన చేసిన టీడీపీ, జనసేన అప్పటి నుంచి పార్టీ సమన్వయం కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా రెండు పార్టీల కీలక నేతలు సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో కలిసి పనిచేసేలా ప్లాన్ చేశారు. ఇరు వర్గాల మధ్య ఉన్న అపోహలు తొలగించే ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. టికెట్ల అంశంపై ఇప్పటి వరకు చర్చించింది లేదు. దీనిపై మీడియా సమావేశాల్లో ప్రశ్నలు ఎదురవుతున్నా దాటవేస్తూ వస్తున్నాయి ఇరు పార్టీలు ఎన్నికలు మరో మూడు నెలలు ఉన్నందున ఇకపై దీనిపై నాన్చివేత ధోరణి పనికి రాదని భావిస్తున్నారు ఇరు పార్టీల అధినేతలు. టికెట్ల అంశంలో భాగంగా ఆదివారం అధినేతల మధ్య కీలక సమావేశం జరిగినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా టీడీపీ అధినేత కీలక ప్రతిపాదన తెరపైకి తీసుకొచ్చారు. జనసేనకు ఆంధ్రప్రదేశ్‌లో 25 అసెంబ్లీ సీట్లు, రెండు పార్లమెంట్ సీట్లు ఇస్తామని చెప్పినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. దీనిపై పార్టీలో చర్చించి పవన్ కల్యాణ్ రిప్లై ఇస్తామని అన్నారట. జనసేన పార్టీ బలంగా ఉన్న ప్రాంతాల్లో 25 స్థానాలు ఇస్తామని వీటిలో ఈస్ట్ వెస్ట్‌లో ఎక్కువ ఉంటాయని చెప్పుకుంటున్నారు. భవిష్యత్ భేటీల్లో ఈ స్థానాలపై మరింత క్లారిటీ రానుంది.

ఏ జిల్లాలో ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేయనున్నారు.. ఎవరికి ఎన్ని సీట్లు, రెబల్స్ బెడద లేకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై మాట్లాడుకోనున్నారు.పవన్ కల్యాణ్ కూడా ఆ రెండు జిల్లాల నుంచే పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలుస్తోంది. గతంలో ఆయన గాజువాక, భీమవరం నుంచి పోటీ చేశారు. రెండు చోట్ల కూడా ఓడిపోయారు. అయితే ఇప్పుడు కచ్చితంగా విజయం సాధించేలా పార్టీ బలంగా ఉన్న స్థానంలో పోటీ చేయాలని యోచిస్తున్నారట. అందుకు రెండు నియోజకవర్గాలను కూడా సెలెక్ట్ చేశారని చెప్పుకుంటున్నారు. గాజువాక నుంచి పవన్ పోటీ చేసేందుకు ప్రస్తుతానికి డైలమాలో ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కచ్చితంగా దానికి బదులు పిఠాపురం, భీమవరం స్థానాల్లో ఒక చోట నుంచి పోటీ చేయడానికి సిద్ధపడుతున్నారట. ఇప్పటికే పార్టీ వర్గాలకు దీనిపై సమాచారం ఇచ్చారని అంటున్నారు.

# మహిళలకు, వృద్ధులకు రేవంత్ న్యూఇయర్ గిఫ్ట్

## - 4వేల పెన్షన్, రూ 500కే గ్యాస్ సిలిండర్ అమలుకు ముహూర్తం ఖరారు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం గ్యారంటీల అమలుపై వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా మరో రెండు పథకాల అమలుకు ముహూర్తం నిర్ణయించింది. ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం..తాజాగా మరో రెండు ప్రారంభం పైన నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవమైన ఈ నెల 28వ తేదీ ఇందుకు ముహూర్తంగా ఖరారు చేసింది. కొత్త సంవత్సరం కానుకగా ఇవి అమల్లోకిరానున్నాయి.

### హామీల అమలు దిశగా

తెలంగాణలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సోనియా గాంధీ జన్మదినం నాడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రూ 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు అమల్లోకి తీసుకొచ్చారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవమైన ఈ నెల 28 నుంచి మరో రెండు పథకాలను ప్రజలకు అందజేయనుంది. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ నిర్వహించిన రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలోనూ ఆరు గ్యారెంటీలపై చర్చ జరిగింది. పార్టీ వ్యవస్థాపక దినమైన డిసెంబరు 28 నుంచి పింఛను పెంపు, రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలు ప్రక్రియను ప్రారంభించాలని ఇందులో నిర్ణయించారు. భారీ కసరత్తు అవసరం లేకుండా, తక్షణమే ప్రారంభించగలిగే పథకాలు ఏమున్నాయనే అంశంపై గాంధీ భవన్‌లో జరిగిన కాంగ్రెస్ పీఏసీలో చర్చించారు.

### పెన్షన్ - గ్యాస్ సబ్సిడీ

ఈ క్రమంలోనే 'చేయూత'లో భాగంగా నెలవారీ పింఛనును రూ.4 వేలకు పెంచి ఇవ్వాలన్నదానిపై ఏకాభిప్రాయం వ్యక్తమైనట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా పింఛను తీసుకుంటున్న లబ్ధిదారుల లెక్కలు కూడా సిద్ధంగా ఉన్నాయి. ప్రతి నెల 45 లక్షల పైగా బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ జరుగుతోంది. వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, హెచ్ఐవీ, బోదకాలు బాధితులకు ప్రస్తుతం ఆసరా పింఛను కింద నెలకు రూ.2,016 చొప్పున ఇస్తున్నారు. ఇకపై ఇది రూ.4 వేలు కానుంది. ఇప్పటివరకు నెలకు రూ.900 కోట్ల వరకు ఖర్చవుతుండగా పెరిగే పింఛను మొత్తంతో ఇది రెట్టింపయ్యే అవకాశం ఉంది. నెలకు రూ.1,800 కోట్లు చొప్పున ఏటా రూ.21,600 కోట్లకు చేరనుంది. కాగా, వికలాంగులకు రూ.3,016 పింఛను ఇస్తున్నారు. దీనిని పెంచే విషయమై రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### ఈ నెల 28 నుంచి అమలు.?

ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని ఆరు హామీల్లో పేర్కొంది. సిలిండర్ ధర రూ.955 ఉండగా ప్రభుత్వం రూ.455 సబ్సిడీ భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 1.20 కోట్ల వంట గ్యాస్ కనెక్షన్లున్నాయి. ఇందులో దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) 89.99 లక్షల మంది ఉన్నారు. వీరికి ఏడాదికి 6 సిలిండర్లకు రాయితీ ఇస్తే ప్రభుత్వంపై రూ.2,225 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. 12 సిలిండర్లు ఇస్తే అది రూ.4,450 కోట్లవుతుంది. కాగా, కేంద్ర ప్రభుత్వం ఒక్కో సిలిండర్‌పై రూ.40 సబ్సిడీ ఇస్తోంది. మొత్తం డబ్బు చెల్లించి తీసుకున్న తర్వాత ఆ రాయితీని బ్యాంకు ఖాతాలో జమ చేస్తోంది. ఈ రెండు పథకాల అమలు పైన ప్రభుత్వం అధికారికంగా విధి విధానాల పై ప్రకటన చేయనుంది.

# అప్పులతో అభివృద్ధి పనులు

**కరీంనగర్ :** మరో నెలలో సర్పంచ్?ల పదవీకాలం ముగియనుంది. గ్రామ పంచాయితీలో బిల్లులు పేరుకుపోయాయి. పెండింగ్ బిల్లుల కారణంగా.. సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. గత 18 నెలల నుంచి బిల్లులు రాకపోవడంతో.. అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే పలువురు సర్పంచ్?లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా.. మరో నెలలో సర్పంచ్?ల పదవీకాలం కూడా ముగియనుంది. దీంతో పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతున్నారు లోకల్ నాయకులు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో.. గ్రామ పంచాయతీ బిల్లులు పెండింగ్?లో ఉన్నాయి. స్థానికంగా నిధులు లేనప్పటికీ.. సర్పంచ్?లు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. 18 నెలల నుంచి.. నిధులు రావడం లేదు. దీంతో కనీసం సిబ్బందికి కూడా వేతనాలు చెల్లించే పరిస్థితి లేదు. ఒకవేళ నిధులు విడుదలైనప్పటికీ.. విద్యుత్ బిల్లుల కోసం వినియోగిస్తున్నారు. గతంలో అప్పుల బాధ భరించలేక.. కొందరు సర్పంచ్?లు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అంతేకాదు.. పదవి నుంచి తప్పుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్పంచుల పదవీకాలం జనవరి 31తో ముగుస్తుంది. అయినప్పటికీ బిల్లులు మంజూరు గురించి ప్రభుత్వం నుంచి ఎంలాటి సమాధానం లేదు. తాము అప్పులు తెచ్చి అభివృద్ధి చేశామని నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.మేడిపల్లి మండలం గోవిందరం సర్పంచ్ మధుకర్ సుమారుగా 18 లక్షల వరకు అప్పు చేసినట్లు చెబుతున్నారు. ఆ అప్పు చేసిన ధనాన్ని అభివృద్ధి పనుల కోసం వెచ్చించామంటున్నారు. కానీ నిధులు మంజూరు చేయలేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధులు విడుదలకు సంబంధిత అధికారులు చుట్టు తిరిగినా లాభం లేదని.. నిధులు మాత్రం మంజూరు చేయడం లేదని ఆవేదన చెందుతున్నారు.అదే విధంగా సైదాపూర్ మండలం ఆకునూరు సర్పంచ్ రమణారెడ్డి సుమారుగా 49 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేశానంటున్నారు. ఆయనకు కూడా నిధులు మంజూరు చేయలేదని వాపోతున్నారు. చాలా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీలు నిర్మిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయకున్నా.. సొంత డబ్బులు పెట్టుకొని పనులు చేస్తున్నారు. కానీ.. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో అప్పుల పాలవుతున్నారు. నూతన ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.నిధులు మంజూరు కాకపోవడంతో.. ఆర్థికంగా చితికిపోతున్నామని సర్పంచ్?లు తమ గోడును వినిపిస్తున్నారు. లక్షల రూపాయాలు పెండింగ్లో ఉన్నాయని ఆవేదన చెందుతున్నారు. వెంటనే ఇప్పటి వరకూ ఉన్న పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

# ఆరు రాష్ట్రాలకు స్పెషల్ పోలీసులు

**న్యూఢిల్లీ :** లోక్‌సభలో భద్రతా వైఫల్యం ఘటన పై ఢిల్లీ ప్రత్యేక విభాగం పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ ఘటనలో మొత్తం ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రస్తుతం శీతకాల సమావేశాలు కొనసాగుతుండటంతో పార్లమెంట్ ప్రాంగణంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రత్యేక విభాగానికి చెందిన బృందాలు ఆరు రాష్ట్రాల కు వెళ్లాయి. నిందితులను కూడా వెంట తీసుకెళ్లాయి. కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో కేసు వివరాలు సేకరిస్తున్నారు. నిందితుల బ్యాంకు ఖాతాల వివరాలు, పూర్వాపరాలను మరో 50 బృందాలు సేకరిస్తున్నాయి. పార్లమెంటులో అలజడి సృష్టించిన ఘటనకు ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న లలిత్ ఝా ధ్వంసం చేసిన ఆధారాలను పోలీసులు కనుగొన్నారు. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ఫోన్లను అతడు దహనం చేసినట్లు గుర్తించారు. కాలిపోయిన ఫోన్లను ఆదివారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. పార్లమెంట్ లో దాడి ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. నిందితులపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనుక ఉన్న మాస్టర్‌మైండ్ లలిత్ ఝా .కర్తవ్యపథ్ పోలీసుల ముందు లొంగిపోయాడు. రాజస్థాన్ పారిపోయిన లలిత్ ఝా...ఢిల్లీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సరెండర్ అయ్యాడు. దీంతో అతన్ని అరెస్ట్ చేసిన పోలీసులు...దాడి ఘటనపై విచారిస్తున్నారు. మరోవైపు లోక్‌సభలోకి వెళ్లి స్మోక్ అటాక్ చేసిన సాగర్ శర్మ, మనోరంజన్...పార్లమెంట్ బయట రచ్చ చేసిన నీలమ్ దేవి, అమోల్ షిండేలను కస్టడీకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితులపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధకచట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ ఘటనతో ఏ టెర్రర్ గ్రూపులకు సంబంధం లేదని తేలింది. కోల్‌కత్తాకు చెందిన లలిత్ ఝా...ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా సంచలనం రేపాలని అనుకున్నాడు. గురుగ్రామ్‌లోని విక్కీ శర్మ ఇంటికి సాగర్ శర్మ, మనోరంజన్, నీలమ్ అజాద్, ఆమోల్ షిండేలను పిలిపించాడు. ఆరుగురు లోపలికి వెళ్లి స్ప్రే చేయాలని భావించారు. ఇద్దరికే ఎంట్రీ దొరకడంతో విజిటర్స్ పాసులతో సాగర్ శర్మ, మనోరంజన్...లోక్‌సభలోకి వెళ్లారు. పార్లమెంట్ బయట నీలమ్, ఆమోల్ షిండేలు పొగ స్ప్రే చేశారు. లలిత్ ఝా వీడియో రికార్డు చేశాడు. అక్కడి నుంచి రాజస్థాన్ పారిపోవడానికి ముందే...సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేశాడు. మీడియాలో కవరయ్యేలా చూడాలని ఓ ఎన్జీవోకు వీడియో క్లిప్ పంపాడు. దాడికి ముందే నలుగురి ఫోన్లను లలిత్ తీసుకున్నాడు. నిరుద్యోగం, మణిపూర్‌లో హింసకు వ్యతిరేకంగానే దాడి చేసినట్లు నిందితులు చెప్పినట్లు తెలుస్తోంది. కర్ణాటకలోని మైసూరుకు చెందిన మనోరంజన్.. పార్లమెంటులోకి ప్రవేశించేందుకు స్థానిక బీజేపీ ఎంపీ ప్రతాప్ సిన్హా నుంచి విజిటింగ్ పాస్‌లు తీసుకున్నాడు. తనతోపాటు తన స్నేహితుడు అని చెప్పి సాగర్ శర్మకు కూడా మరో పాస్ ఇప్పించాడు. మనోరంజన్ పిలుపు మేరకు మిగతా వారు కూడా ఈ ఘటనలో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఈ ఏడాది జరిగిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సమయంలోనే మనోరంజన్ పార్లమెంట్ వద్ద రెక్కీ నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# ప్రమాదవశాత్తు లోకో పైలెట్ మృతి

## - ఓబులవారిపల్లె రైల్వే స్టేషన్ లో ప్రమాదం

**అన్నమయ్య** ఓబులవారిపల్లె రైల్వే స్టేషన్ లో ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు లోకో పైలెట్ మృతి చెందాడు. స్టేషన్ లో ట్రైన్ పూర్తిగా ఆగక ముందే లోకో పైలెట్ సుమన్ దిగే ప్రయత్నం చేసాడు. జారి పడడంతో తలకు గాయం అయింది. అక్కడికక్కడే మృతి చెందాడు. రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి మృతదేహం తరలించారు. ట్రైన్ అరక్కోణం నుంచి కడపకు వస్తుంది. రేణిగుంట రైల్వే పోలీసులు విచారణ చేస్తున్నారు.

# కేబినెట్ విస్తరణకు కసరత్తు...

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వం కొలువుదీరి 10 రోజులు అవుతుంది. ఇప్పటికే 11 మంది మంత్రులు రేవంత్ టీంలో ఉన్నారు. ఇంకా 7 ఖాళీలు ఉన్నాయి. త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. విస్తరణలో తమకు అవకాశం వస్తుందని పలువురు నేతలు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పార్టీ అగ్రనేతలతో సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపైనా హైకమాండ్‌తో చర్చించనున్నారని సమాచారం. ఈ నెలాఖరులోపు తెలంగాణలో మంత్రి మండలి విస్తరణ ఉంటుందనే ప్రచారం ఊపందుకుంది. ఖాళీగా ఉన్న 7 పోర్టుఫోలియోల కోసం రేవంత్ కసరత్తు పూర్తి చేశారని, మంత్రివర్గ విస్తరణతో పాటు నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ పదవుల భర్తీపై ఫోకస్ పెట్టారని సమాచారం. త్వరలోనే లోక్‌సభ, పంచాయతీ ఎన్నికలు రానున్నాయి. ఈ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రావాలంటే కీలకమైన నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని రేవంత్ ఆలోచిస్తున్నారు.అన్నింటి కంటే ముఖ్యమైన 7 మంత్రి పదవులపై చాలా మంది ఆశలు పెట్టుకొని ఉన్నారు. ఇప్పటికే మంత్రి పదవులు వచ్చిన జిల్లాల నుంచి పెద్దగా పోటీ లేకపోయినా ప్రాధాన్యత ఇవ్వని జిల్లాల నుంచి మాత్రం భారీగానే కాంపిటీషన్ ఉంది. ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రివర్గంలో చోటు దక్కలేదు. హైదరాబాద్ లో ఒక్కరు కూడా కాంగ్రెస్ తరపున గెలవలేదు. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, వికారాబాద్ నుంచి గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి నుంచి రామ్మోహన్ రెడ్డి విజయం సాధించారు. వీరిలో గడ్డం ప్రసాద్ కుమార్ కు స్పీకర్ పదవి దక్కింది. మిగిలిన ఇద్దరిలో మల్ రెడ్డి రంగారెడ్డి చాలా సీనియర్. అనేక పర్యాయాలు విజయం సాధించారు. ఆయన రేసులో ముందున్నారు. హైదరాబాద్ లో కొన్ని సీట్లు వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావించింది. కానీ ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. కచ్చితంగా గెలుస్తామని ధీమాతో ఉన్న నాంపల్లిలో ఫిరోజ్ ఖాన్ ఓటమి పాలయ్యారు. మరోవైపు నిజామాబాద్ లో మాజీ మంత్రి షబ్బీర్ అలీ సైతం పరాజయం పాలయ్యారు. ఇద్దరు నేతలు రేవంత్ రెడ్డికి సన్నిహితులు. షబ్బీర్ అలీకి ఇస్తే నిజామాబాద్ తో పాటు మైనార్టీకి ఇచ్చినట్లు అవుతుంది. ఫిరోజ్ ఖాన్ కు ఇస్తే మైనార్టీతో పాటు హైదరాబాద్ కు ప్రాతినిధ్యం కల్పించినట్లు అవుతుంది. మైనార్టీల్లో ఒకరికి మంత్రి ఇస్తే ఎవరికి ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ్ సాగర్ రావు, వివేక్ వెంకటస్వామి, నిజామాబాద్ జిల్లాలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావు మంత్రివర్గంలో చోటు కోసం ప్రయత్నిస్తున్నారు. మల్కాజిగిరి నుంచి ఓడిపోయిన మైనంపల్లి హన్మంతరావు మంత్రి పదవి ఆశిస్తున్నారు. అయితే ఆయన్ను మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దింపాలనే ఆలోచన ఉన్నట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు, కేబినెట్ విస్తరణలో అవకాశం కల్పించేలా కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. షబ్బీర్అలీ, అంజన్‌కుమార్, మధుయాష్కీలు మంత్రులుగా అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీలుగా ఎంపిక చేస్తారని వారి అనుచరులు చెబుతున్నారు. అదే సమయంలో కీలకమైన హోం శాఖ ఎవరికైనా అప్పగిస్తారా లేక సీఎం వద్దనే ఉంచుకుంటారా అనే చర్చ కూడా సాగుతోంది. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనుండడంతో ముందుగా పదవుల పంపిణీ ద్వారా పార్టీలో జోష్ తేవాలని భావిస్తున్నారు. లోక్‌సభ అభ్యర్థుల విషయంలోనూ ఇప్పటికే ఒక జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణలో గ్రేటర్ హైదరాబాద్‌కే తొలి ప్రాధాన్యం ఇస్తారని సమాచారం. హైదరాబాద్ నగరంలోని నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరూ ఎన్నికల్లో గెలవలేదు. మంత్రివర్గంలో స్థానం కల్పించిన తర్వాత మండలికి పంపుతారన్న ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గంలో ఆరుగురు ఓసీలు ఉంటే బీసీలు ఇద్దరు, ఎస్సీలు ఇద్దరు, గిరిజనులు ఒకరు ఉన్నారు. ఓసీ సామాజివర్గంలో మల్ రెడ్డి రంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి రేసులో ముందున్నారు. ఎస్సీల్లో మాల, మాదిగ సామాజిక వర్గాలను తీసుకున్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్ ను స్పీకర్ గా నియమించడంతో మాదిగ సామాజికవర్గం నేతకు కేబినెట్ లో చోటు ఇస్తున్నారని ప్రచారం జరుగుతోంది. బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాల్సి వస్తే ఎవరికి ఇవ్వాలన్న దానిపై కసరత్తు జరుగుతోంది.

# డ్రగ్స్‌పై పోలీసుల కన్ను

**హైదరాబాద్ :** హైదరాబాదు మత్తు మాఫియాపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. భాగ్యనగరాన్ని డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చేలా పోలీసులు టార్గెట్ నిర్దేశించుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి కూడా స్పష్టమైన ఆదేశాలు అందడంతో మొత్తం మాఫియా ఆట కట్టించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. తాజాగా హైదరాబాదులోని పలు పబ్బులపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీసుల తనిఖీలతో ఓనర్స్‌లలో ఆందోళన మొదలైంది. హైదరాబాద్ డ్రగ్ ఫెడ్లర్లకు షెల్టర్ జోన్ లాగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి మత్తు పదార్థాలను నగరానికి తీసుకువచ్చి డ్రగ్ ఫెడ్లర్లు విక్రయానికి పాల్పడుతున్నారు. ప్రత్యేకంగా నెట్వర్క్‌లను ఏర్పాటు చేసుకుని ఖాకిలా కళ్ళు కప్పి డ్రగ్స్ విక్రయిస్తున్నారు. పోలీసుల నిఘా పెరగడంతో ఎత్తుకు పైఎత్తులు వేస్తూ తమ దందా ను కొనసాగిస్తున్నారు. తాజాగా పోలీస్ శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ అంశంపై సీరియస్ అయ్యారు. హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. హైదరాబాదులో పబ్బులపై వెస్ట్ జోన్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మొట్టమొదటిసారిగా ఈ తనిఖీలలో స్నిపర్ డాగ్స్ ను వినియోగించారు. స్నిపర్ డాగ్స్ తో పాటు క్లూస్ టీం ను కూడా వెంట తీసుకుని పబ్బుల్లో తనిఖీలు నిర్వహించారు. పబ్బుల్లో డ్రగ్స్ వినియోగం అధికంగా ఉంటుందనే భావన ఉంది. పబ్ ఓనర్స్ నేరుగా డ్రగ్ సప్లై చేస్తున్నట్టు ఆరోపణలు కూడా వచ్చాయి. తాజాగా పోలీసుల తనిఖీలతో పబ్ యాజమానులలో ఆందోళన మొదలైంది. న్యూ ఇయర్ ను క్యాష్ చేసుకోవడానికి ఇప్పటికే పబ్ నిర్వాహకులు పలు ఈవెంట్లను ప్లాన్ చేశారు. ఈవెంట్లో డ్రగ్స్ తో పాటు గంజాయి కూడా వినియోగించే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో పబ్ లలో డ్రగ్స్, గంజాయి అమ్మకాలపై పోలీసులు దృష్టి సారించారు. పబ్ లలో డ్రగ్స్ అమ్మకాలు కొనసాగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. కేవలం పబ్బులు మాత్రమే కాకుండా సిటీ శివారులో ఉండే ఫార్మ్ హౌస్ లపై కూడా ప్రత్యేక నిఘా ఉంచారు. ఫార్మ్ హౌస్ లలో సైతం సాంఘిక కార్యకలాపాలతో పాటు మత్తు పదార్థాల వినియోగం అధికంగా ఉంటుందని ఆరోపణలు వస్తున్నాయిఇదే కాకుండా డిసెంబర్ 31న పలు పబ్బులు ఏర్పాటు చేసిన ఈవెంట్లపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు పోలీసులు. గతంలో డ్రగ్స్ సప్లై చేసినట్టు ఆరోపణలు ఉన్న పబ్బుల పై ఈ నిఘా మరింత అధికం చేశారు.

# తిరుచానూరు స్థానికులకు ధనుర్మాస శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం సులభతరం

**తిరుపతి** ధనుర్మాసంలో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు కలుగుతాయి అని ప్రజల నమ్మకం.తిరుచానూరు స్థానిక ప్రజలు ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో వేకువ జామున శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి టీటీడీ వారు అనుమతించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఈ ఏడాది స్థానికులకు దర్శనం కల్పించడంలో అధికారులు అంగీకరించకపోవడంతో స్థానికులు పెద్ద ఎత్తున అసహనం వ్యక్తం చేశారు. తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ద్వారా సమాచారం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యుడు మోహిత్ రెడ్డిలు టిటిడి ఉన్నత అధికారులతో మాట్లాడారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా స్థానిక భక్తులకు అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. దీంతో అధికారులు సైతం స్థానికులకు దర్శనం కల్పించడానికి అంగీకరించి వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తిరుచానూరు సర్పంచ్ రామచంద్ర రెడ్డి సూచనలు మేరకు ఆలయ పేష్కర్ రమేష్ కు తిరుచానూరు స్థానికులకు ధనుర్మాస దర్శనం కల్పించవలసినదిగా వినతి పత్రాన్ని సమర్పించారు తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి చొరవతో ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ల సహకారంతో సమస్య పరిష్కారం కావడంతో తిరుచానూరు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఈ నెల 26 వ తేదీన ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణ ప్రారంభం



**కర్నూలు :** ఈ నెల 26 వ తేదీన ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణ ప్రారంభం కానున్నందున, పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆడుదాం ఆంధ్ర నిర్వహణ పై మండల స్పెషల్ ఆఫీసర్ లతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్లేయర్ రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తి అయిందని, ఇక టీమ్స్ ఏర్పాటు, గ్రౌండ్స్ గుర్తింపు పై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రతి సచివాలయం పరిధిలో 5 క్రీడలను కచ్చితంగా నిర్వహించాలన్నారు.. అందుకనుగుణంగా గ్రౌండ్స్ ను గుర్తించి ఆడడానికి వీలుగా ఉండేలా వాటిని సిద్ధం చేయాలన్నారు..అలాగే ఆయా క్రీడలకు సంబంధించిన క్రీడాకారులతో టీములు ఏర్పాటు చేయాలన్నారు. ఏ సచివాలయం, ఏ గ్రౌండ్ లో, ఏ టీమ్ ఆడతారు అన్న వివరాలతో షెడ్యూల్ ను రూపొందించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ..రెండు,మూడు రోజుల్లో ఈ ప్రక్రియలన్నీ పూర్తి కావాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన కిట్స్ పూర్తి స్థాయిలో చేరాయో లేదో చెక్ చేసుకోవాలన్నారు. తాగునీటి తో పాటు క్రీడాకారులకు తప్పనిసరిగా భోజన సదుపాయం కల్పించాలన్నారు..ఇందుకోసం నేడో, రేపో నిధులు విడుదల కానున్నాయని కలెక్టర్ తెలిపారు. ఆయా క్రీడలకు రెఫరీలుగా వ్యవహరిస్తున్న వారు క్రీడలకు సంబంధించిన నియమ నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలన్నారు.. . నియమ నిబంధనల కాపీలను రెఫరీ లకు అంద చేయాలన్నారు.. క్రీడల నిర్వహణల సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు..మండల స్పెషల్ ఆఫీసర్లు గురువారం వారికి కేటాయించిన మండలాలకు వెళ్లి, ఏర్పాట్లన్నీ సజావుగా జరుగుతున్నాయా లేదా పరిశీలించాలన్నారు.. సంబంధిత మండల,గ్రామ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి, ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. సచివాలయానికి ఒక మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్ లకు సూచించారు.మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ మాట్లాడుతూ నగరంలో క్రీడల నిర్వహణకు 32 మైదానాలు గుర్తించడం జరిగిందని, అందులో 7 మైదానాలు కేవలం క్రికెట్ కోసం రిజర్వ్ చేసి ఉంచడం జరిగిందన్నారు. క్రీడల నిర్వహణ పట్ల ఒక సెంట్రలైజ్డ్ షెడ్యూల్ తయారు చేసి అన్ని సచివాలయాలకు షెడ్యూల్ వివరాలు తెలపడం జరిగిందన్నారు. క్రీడల నిర్వహణ లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్ల సేవలను వినియోగించుకోవడం జరుగుతోందని, పిఈటి లను 50 మందిని గుర్తించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఎస్డిఓ శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కౌతాళం** కుటుంబ సభ్యులకు అండగా తోడుగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలని బీదవారికి ప్రతి ఒక్కరికి తోడుగా ఉన్నారని ప్రజల కోసం ఆరాటపడి వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే , మరియూ సతీమణి జయమ్మ పేర్కొన్నారు. సోమవారం కౌతాళం గ్రామంలో సచివాలయం 2 లో గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. గడప గడప కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి అర్హులైన వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకొని ఏదైనా సమస్యలు ఉంటే మండల నాయకులు, గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని వారిని కోరారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా వాటి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రహ్లాద చారి ,సర్పంచ్ పాల్ దినకర్, ఎంపీడీవో సుబ్బరాజు పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ ఎంపిపి బుజ్జి స్వామి, మాజీ ఎంపిటిసి చౌదరి, బసవ,గురూ రెడ్డి, సుబ్బరాజు, మాజీ, సర్పంచ్ అవతార్, సమద్ ,తిక్కయ్య ,తదితరులు గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు

# కాళేశ్వరానికి కేసీఆర్ నైతిక బాధ్యత వహించాలి

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల** జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. కాళేశ్వరం ప్రాజెక్టు బాధ్యులను ఉరి తీయాలి. ప్రాజెక్టు కు ఇంజనీర్ లు డిజైన్ చెయ్యాలి.. మాలాంటి నేతలు చేస్తే ఇలాంటి ఫలితమే వస్తుంది.మా హయాంలో నిర్మించిన దేవాదుల ప్రాజెక్టు కు ఇంతకు పదింతల వరద వచ్చిన చెక్కు చెదరలేదు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత లోపం తో జాతీయ స్థాయిలో తెలంగాణ తలదించుకుంది. దానికి కేసీఆర్నైతిక బాధ్యత వహించాలని అయన అన్నారు.

# బిగ్ బాస్ విజేతకు హరీష్ రావు శుభాకాంక్షలు

**సిద్దిపేట** బిగ్ బాస్ 7 సీజన్ విన్నర్ పల్లవి ప్రశాంత్ కి మాజీ మంత్రి హరీష్ రావు ఫోన్ చేసారు. బిగ్ బాస్ టైటిల్ విన్ కావడంతో శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రవి దత్తత గ్రామం గజ్వేల్ (మం)కోల్గురు గ్రామానికి చెందిన పల్లవి ప్రశాంత్. రెండు మూడు రోజుల్లో

ప్రజాప్రశ్న



# సకల కళలకు ప్రభుత్వ ప్రోత్సాహం



**హైదరాబాద్** నపద కళలకు, సంప్రదాయాలకు తెలంగాణ పెట్టని కోట అనీ, తెలంగాణ సమాజంలోనే కళాకారులను గౌరవించే తత్వం ఉందనీ, తెలంగాణ ప్రజలు అనాది జీవన కళలను నిరంతరం కాపాడుకుంటూ వస్తున్నారని ఎక్సైజ్ ప్రోహిబిషన్, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణలోని ఆశ్రిత కులాలలో అత్యున్నత కళా ప్రతిభ, సాంస్కృతిక విశిష్టత దాగి ఉందని, అలాంటి కళాకారులలో వైష్ణవతత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే మిత అయ్యల్ వార్లు ఒకరని ఆయన అన్నారు. డా. ఆవాల వీణ రచనలో భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించిన 'మిత అయ్యల్ వార్లు' పుస్తకాన్ని ఈ రోజు సెక్రెటేరియట్ లో ఆవిష్కరించిన ఆయన, భవిష్యత్ లో అన్ని రకాల ఆశ్రిత కులాల కళారూపాలు, జానపద కళలకు సంబంధించిన విశేషాలను సేకరించి ప్రచురిస్తామని అన్నారు. తెలంగాణలో ఉన్న సమస్త జానపద, గిరిజన, గ్రామీణ వృత్తికళా రూపాలను, హైదరాబాద్ దక్కనీ, శాస్త్రీయ సంప్రదాయ కళారూపాలను, సాహిత్యాన్ని, చరిత్ర రచనను ప్రోత్సహించే దిశగా మరిన్ని చర్యలు చేపడతామని, సకల కళలకు శాశ్వతత్వాన్ని చేకూర్చే దిశగా డాక్యుమెంటేషన్ చేస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ ఇతరులు పాల్గొన్నారు

# స్కూల్‌లో జింక మృతి



**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో దారుణం జరిగింది. ఓ విద్యా సంస్థలో కృష్ణ జింక మృతి చెందినట్లు సమాచారం. వన్య ప్రాణుల చట్టానికి నీళ్ళొదులుతూ ఆ పాఠశాల యాజమాన్యం అక్కడ వన్యప్రాణుల్ని పెంచుతున్నట్లు సమాచారం. పర్యవేక్షణ లోపం వల్లే కృష్ణ జింక మృతి చెందిందని స్థానికులు అంటున్నారు. సుమారు 15 నుండి 20 జింకల వరకూ ఆ పాఠశాలలోని తోటలలో ఉన్నట్లు అత్యంతవిశ్వసనీయ సమాచారం.తరచూ వీటిని అటవీ శాఖాధికారులు పర్యవేక్షిస్తున్నప్పటికీ ఆదివారం జింకల మధ్య జరిగిన కోట్లాటలో ఒక జింకకు బలమైన గాయాలు తగిలినట్లు తెలుస్తుంది. గాయపడిన జింక మృతి చెందగా అటవీశాఖాధికారుల పర్యవేక్షణలో పశు వైద్యశాఖ అధికారి డాక్టర్ విజయ్ పోస్టుమార్టం నిర్వహించారని తెలిసింది. ఇదే విషయమై పాఠశాల యాజమాన్యాన్ని వివరణ కోరగా జింకల పర్యవేక్షణ చూసుకునేవారుఅందుబాటులో లేరని సమాధానం ఇచ్చారు.

## ఆత్కూరు పోలీస్ స్టేషన్ని

# తనిఖీలు చేసిని గన్నవరం డిఎస్పి

**గన్నవరం** గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం. హనుమాన్ జంక్షన్ సర్కిల్ పరిధిలోని ఆత్కూరు పోలీస్ స్టేషన్ను డిఎస్పి అర్ జీ జయ సూర్య సాధారణ తనిఖీలలో భాగంగా సందర్శించి రికార్డ్సుపరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి జయ సూర్య మాట్లాడుతూ గత 2022 సంవత్సరంలో పోలిస్తే 2023 సంవత్సరంలో ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు చాలా తగ్గింది. దొంగతనాల్లో నేరాల్లోరికవరీ రేటు 80 శాతం పైన ఉంది. 2023 సంవత్సరంలో మొత్తం ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 274 కేసులు నమోదు అయ్యాయి. ఆత్కూరు పోలీస్ స్టేషన్ ప్రధానంగా రెండు మండలాల్లోని విలేజలనుకవరేజ్ చేస్తూ, జాతీయ రహదారి కి అందుబాటులో ఉండటం వలన సిబ్బంది అలర్ట్ గా ఉండాలి. జాతీయ రహదారిపై ఆక్సిడెంట్లు ప్రమాదాలు జరిగినప్పుడు మరణాల రేటు ఈ సంవత్సరం చాలావరకుతక్కువగానే ఉందని అన్నారు. . అనంతరం స్టేషన్ సిబ్బందికి దిశా నిర్దేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ, నవీన్ నరసింహమూర్తి, ఆత్కూరు ఎస్సై టి సూర్యశ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో సెబ్ జూనియర్ అసిస్టెంట్



**ఒంగోలు** ప్రకాశం జిల్లా ఎస్ఈబీ జాయింట్ డైరెక్టర్ ఆఫీస్ లో మంగళవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. అక్కడి జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఫరూక్ అహ్మద్ ?7,000 లంచంతీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## జూనియర్ డాక్టర్లతో

# ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని జూనియర్ డాక్టర్లతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో మంగళవారం ఉదయం జూనియర్ డాక్టర్లు సమావేశమై తమ సమస్యలను వివరించారు. ఈ సమావేశం అనంతరం జూనియర్ డాక్టర్లు మీడియాతో మాట్లాడారు.వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో జరిపిన చర్చలు సఫలమైనట్లు పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి నెల 15వ తేదీ లోపు స్టైఫండ్ ఇస్తామని చెప్పారు. పీజీ విద్యార్థులు వస్తున్న కొద్ది రూమ్స్ సరిపోవడం లేదని, కొత్తగా హాస్టల్ భవనాలు నిర్మించాలని కోరడంతో మంత్రి అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కొత్త భవనం నిర్మించాలని కోరామని, దానికి రెండు నెలల్లో శంకుస్థాపన చేస్తామని మంత్రి చెప్పినట్లు

## మున్సిపల్ కార్మికుల సమ్మెను

# జయప్రదం చేయండి

**– బద్వేల్ మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె నోటీసు ఇచ్చిన కార్మికులు**

**బద్వేలు** సమస్యలను పరిష్కారం కై ఈనెల 27వ తేదీన సమ్మెలోకి పోతున్నామని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డికి మంగళవారం కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చారు ఈ సందర్భంగా ఏఐటియుసిమున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్, మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకుసంబంధించి జీవో నెంబర్ 30 సవరించి స్కిల్డ్,అన్ స్కిల్డ్,సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలని, డ్రైవర్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే పార్క్ వర్కర్లు,స్కూల్ స్వీపర్లకుతదితరులకు హెల్త్ అలవెన్స్ అందివ్వాలని, కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లించాలని, కరోనా విపత్తులో పనిచేసే మరణించిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు చెల్లించాలని,పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవుల వేతనం విడుదల చేయాలని, జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని, టైం స్కేల్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకు సుప్రీంకోర్టుతీర్పు ప్రకారం 30 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500 సాంఘిక భద్రత కల్పించాలని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమపథకాలు యధావిధిగా కొనసాగించాలని 62 సంవత్సరాలు నుండి రిటైర్మెంట్ అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు చెల్లించాలని తదితర డిమాండ్లపై సమ్మె నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ ఐ టి యు సి బద్వేల్ పట్టణ అధ్యక్షులు జిఎల్ నరసింహ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున మున్సిపల్ యూనియన్ నాయకులు జెవి రమణ రావు సునీల్ నాగరాజుప్రసాద్ బాబి తదితరులు పాల్గొన్నారు.

# మినీ వ్యాన్‌లో మంటలు.. వ్యక్తి సజీవ దహనం

**కాకినాడ** వాకలపూడి ఇండస్ట్రియల్ ఏరియా లో సంతోషి ఆయిల్ కంపెనీ లోకి లోడింగ్ కు వెళు తున్న మినీ వ్యాన్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక వ్యక్తి సజీవదహనం అయ్యాడు. సామర్లకోట మండలం పవర గ్రామానికి చెందిన బాలరాజు (70)గా గుర్తించారు.
డోర్ తెరుచుకోక పోవడం కారణంగా సజీవదహనం అయ్యాడు. కాకినాడ డిఎస్పీ మురళీ కృష్ణా రెడ్డి, కాకినాడ రూరల్ ఎమ్మార్వో మొరార్జీ, సర్పవరం సిఐ ఆకుల మురళీ కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# ఆటో, టాక్సీ డ్రైవర్ల అందోళన



**హైదరాబాద్** ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని తెలంగాణ స్టేట్ ఆటో అండ్ టాక్సీ డ్రైవర్స్ యూనియన్ నేతలు ఆరోపించారు. వెంటనే ఆటో డ్రైవర్ల ఉపాధిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ బస్ భవన్ ముందు ల్ గ్రేటర్ హైదరాబాద్ ఆటో, టాక్సీ డ్రైవర్స్ యూనియన్ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిఎమ్ఎస్ జాతీయ నాయకుడు రవిశంకర్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తాము నష్ట పోతున్నామని అన్నారు.ఓలా, ఉబర్ , రాపిడ్ బైక్ ల అక్రమ వ్యాపారం వల్ల ఆటో డ్రైవర్స్ తీవ్రంగా నష్టపోయి రోడ్డున పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ తీరు మార్చుకొని మహాలక్ష్మి పథకం సవరించి...,ఆటో డ్రైవర్ల కి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

# భర్త ఇంటిముందు భార్య ధర్నా



**హైదరాబాద్** తనకు న్యాయం చేయాలంటూ గత మూడు రోజుల నుండి వారసిగూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని ముషీరాబాద్ బాపూజీ నగర్ లో భర్త ఇంటి ముందు భార్య పవిత్ర ధర్నా చేసింది. పోలీసులు ధర్నాను అడ్డుకున్నారు. పోలీసులు, మహిళల మధ్య వాగ్వాదం నెలకొనడంతో పరిస్థితి ఉద్రిక్తం గా మారింది.

# ఆన్లైన్ గేమ్‌లో డబ్బులు పొడగట్టుకుని ఆత్మహత్య

**– సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టిన బాధితుడు.**

**యాదాద్రి భువనగిరి** భువనగిరి మండలం, బండ సోమవారం గ్రామానికి చెందిన "చెరుకూరి ప్రసాద్".. ఆన్లైన్ గేమ్ లకు బానిస అయ్యాడు. తాతలనాటి ఆస్తి ఎకరం పొలం అమ్మగా డబ్బులు రాగా.. ఆ డబ్బులతో వ్యాపారం చేసుకుని భూమి కొనుక్కోవాలి అనుకున్న అతనికి.. ఆన్లైన్ గేమ్ వ్యసనంగా మారింది. దీంతో.. డబ్బులు అన్ని ఆన్ లైన్ గేమ్ లో పోగొట్టుకున్నాడు. చివరకు తన చావుకు కారణం తండ్రి అని.. సెల్ఫీ వీడియో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పెట్టారు. విషయం తెలుసుకున్న తండ్రి భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఇంతవరకు ఆన్లైన్ గేమ్ కు బానిసైన ప్రసాద్ ఆచూకీ లభించలేదు.

# ఆటో కార్మికుల బస్ భవన్ ముట్టడి

**– మహాలక్ష్మి పథకం రద్దు చేయాలనీ డిమాండ్**

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని బస్ భవన్‌ను ఆటో కార్మికులు ముట్టడించారు. మహాలక్ష్మి పథకంతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని, దానిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీఎంఎస్ ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడిలో పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల తమకు గిరాకీ పడిపోయిందని కార్మికులు, గతంలో రోజుకు రూ.1000 నుంచి రూ.1500 సంపాదించేవారమని, ఇప్పుడది రూ.400లకు పడిపోయిందని ఆందోళన వ్యక్తంచేశారు.

ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోవాలని, కనీసం కిస్తీలు కూడా కట్టలేకపోతున్నామని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్ల ఆదాయానికి రోజు రూ.1000 వరకు గండి పడిందని బీఎంఎస్ అనుబంధ తెలంగాణ స్టేట్ ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఇప్పటికే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోడ్రైవర్లు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, వారికి ఇబ్బంది కలుగకుండాచర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, ఇదే విషయమై అన్ని జిల్లాల్లో ఆటో కార్మికులు రోడ్లెక్కుతున్న విషయం తెలిసిందే.

# పాతబస్తి తరహాలో కరెంటు సిబ్బందిపై దాడి

**నిర్మల్** నిర్మల్ జిల్లా భైంసాలో డీ ఫాల్టర్ లిస్ట్ బకాయిలు వసూలు చెయ్యడానికి వెళ్ళిన విద్యుత్ సిబ్బందిపై వినియోగదారుడు మోబిన్ దాడికి దిగారు. కుంట ఏరియాకు చెందిన మోబిన్ అనె వ్యక్తి తన ఇంటి కరెంటు బిల్లు 25వేల రూ.లు బాకాయి ఉండటంతో సుదాకర్ జూనియర్ లైన్ మెన్ వసూలు చెయ్యడానికి వెళ్ళాడు. విద్యుత్ చోరికి పాల్పడిన మోబిన్ ఇంటికి వెళ్ళిన సిబ్బందిపై కర్రతొ దాడికి దిగాడు. కుంట ఏరియాలొ రెండు గంటల పాటు కరెంటు ను నిలిపివేసారు. దాడి నుండి తప్పించుకున్న సిబ్బంది..భైంసా టౌన్ లొ మోబిన్ పై పిర్యాదు చేసారు. సిబ్బందిపై దాడికి నిరసిస్తు పోలీసు స్టేషన్ ముందు నిరసన తెలిపారు.

# మధ్యప్రదేశ్ అసెంబ్లీలో ఫోటోల రాజకీయం..

**– నెహ్రూ స్థానంలో అంబేద్కర్ చిత్రపటం**



**భోపాల్ :** మధ్యప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నిన్న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో ఇప్పటికే ఉన్న మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాన్ని తొలగించారు. ఆ స్థానంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రాన్ని ఏర్పాటు చేశారు. మరో వైపు ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాన్ని తొలగించకుండా అలానే ఉంచారు. ఇప్పుడు స్పీకర్ చైర్‌కు కుడి వైపున గాంధీ, ఎడమవైపు అంబేద్కర్ చిత్రపటాలు దర్శనమిస్తున్నాయి.ఇక నెహ్రూ చిత్రం తొలగింపుపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. బీజేపీ పార్టీ చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీలో నెహ్రూ ఫోటోను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అబ్బాస్ హాఫీజ్ ట్వీట్ చేశారు.బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడటం దురదృష్టకరం అని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా అసెంబ్లీలో వేలాడదీసిన దేశ తొలి ప్రధాని చిత్రపటాన్ని తొలగించడం బీజేపీ యొక్క మెంటాలిటీని తెలియజేస్తుందన్నారు. వీలైనంత త్వరగా మాజీ ప్రధాని ఫోటోను అసెంబ్లీలో పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే తామే ఆ పని చేస్తామని అబ్బాస్ తెలిపారు.

## ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన పురందేశ్వరి

**విశాఖపట్నం** విశాఖ లో ఇఎస్ఐ 400 పడక ల మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణ స్థలాన్నిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పరిశీలించారు. ఇఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇఎస్ఐ అధికారులు ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రి నిర్మాణానికి సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి,సాగి కాశీ విశ్వనాథ్ రాజు, జిల్లా అధ్యక్షుడు రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప బక్తులపై లాఠీ చార్జి

**తిరువనంతపురం** అయ్యప్ప భక్తులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేసారు సోమవారం రాత్రి నుండి శబరిమల మార్గం మధ్యలో అయ్యప్ప స్వాములను పోలీసులు నిలిపివేసారు. తాళ్లను కట్టి భక్తులను గంటల తరబడి నిల్చిబట్టడంతో భక్తులు మండిపడ్డారు. చిన్న పిల్లలు ఉన్నారని , ఎంతసేపు నిల్చోవాలంటూ నిలదీసిన అయ్యప్ప భక్తులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేసారు. 18 కంపార్టుమెంట్ లలో అయ్యప్ప స్వాములువేచి వున్నారు. దర్శనానికి సుమారు 10 గంటలకు పైగా సమయం పడుతోంది. అయ్యప్ప స్వాములకు కనీసం మంచి నీళ్ళు కూడా అందించపోవడంతో ట్రావెన్ కోర్ దేవస్థాన బోర్డుతో ఆరోపణలు వెల్లువెత్తాయి.

# గాంధీ విగ్రహం ధ్వంసం

**ఖమ్మం** ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతం 33వ డివిజన్ లో గాంధీ నగర్ లో గాంధీ విగ్రహాన్ని ర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. దాంతో 33వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమరాణి – వీరభద్రం నేతృత్వంలో విగ్రహం వద్ద నిరసన కు దిగా,రు. ఇది ముమ్మాటికే బిఆర్ఎస్ నీ ఎదుర్కోలేక ప్రత్యర్థుల చేసిన కుట్ర అనీ ఆరోపించారు. ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. గంజాయి మత్తులో సంచరిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

# నీళ్లు లేవు సారూ

**ఖమ్మం** ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరుపేట గ్రామంలోని బీసీ కాలనీకి గత రెండు రోజుల నుంచి మంచి నీరు నిలిచిపోయిందని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. గత ఎన్నికల్లో తాము ఓట్లు వేయలేదని కొందరు కావాలని తాగునీటి మోటారు ఫ్యూజులు తొలగించారని ఆరోపించారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి, విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లామని, అయినా పరిష్కారం చూపటంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు మంచినీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ విషయమై పంచాయతీ సర్పంచి రావూరి శివనాగకుమారిని వివరణ కోరగా తాము మంచినీరు అందకుండా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మిషన్భగీరథ నీరు నిలుపుదల చేయటం సాధ్యం కాదని, ఇలాంటి ఆరోపణలు చేయటం సరికాదన్నారు.

## బస్సుల్లో సీటు

# దొరకడంలేదు సారూ

**జగిత్యాల** మహిళలకు ఉచిత ప్రయాణం కావడంతో బస్సులు కిక్కిరిసి ఉండడంతో తమకు సీటు దొరకడంలేదని జగిత్యాలలో ఓ కాలేజీ అమ్మాయి కన్నీళ్లు పెట్టుకుంది. 'బస్సు ఫ్రీ చేసి మాలాంటి వాళ్లను వెళ్లకుండా చేస్తున్నారు. మా ఊరికి ఇదే లాస్ట్ బస్సు. మాకు కొత్త బస్సు కావాలి ఇప్పుడు' అంటూ వెక్కివెక్కి ఏడ్చింది. అయితే అప్పటికే ఆ బస్సు నిండిపోగా పలువురు మహిళలు ఫూట్ బోర్డు పై నిల్చుని ఉండగా, కొంత మంది స్టూడెంట్స్ వెనుకాల ఉన్న నిచ్చెన పట్టుకొని ప్రయాణించడం ఆందోళన గురిచేందుతున్నారు జగిత్యాల ఆర్టీసీ బస్టాండ్ అర్ధరాత్రి వరకు ప్రయాణికులచే కిక్కిరిసిపోయింది.. సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేదలకు భూమి కొరకు తెలంగాణ నలుమూలల ఉచిత బస్సు ప్రయాణం ఉండడంతో భారీ సంఖ్యలో మహిళలు జగిత్యాలలో ధర్నా చేపటగా తిరుగు ప్రయాణం లో బస్సు లు లేక స్టూడెంట్స్, ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు...

# కొత్తగా రైడ్ బూకింగ్ యాప్

**హైదరాబాద్** కొత్తగా రైడ్ బుకింగ్ యాప్ యారీ అందుబాటులోకి వచ్చింది. ముందుగా హైదరాబాద్లో ఆటో హెయిలింగ్ సేవలను అందిస్తుంది. ఆ తర్వాత ఇతర సేవలను ఆఫర్ చేస్తుంది. ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిస్ట్రిబ్యూటెడ్ కామర్స్ (ఓఎన్డీసీ) ప్రోటోకాల్పై ఏర్పాటు చేసిన ఈ యాప్లో ప్రస్తుతం హైదరాబాద్లోని 20 వేల మంది ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు ఉన్నారు. ఇతర నగరాల్లో కూడా ఈ మొబిలిటీ యాప్ను తీసుకురావడానికి యారీ కృషి చేస్తోంది.
వచ్చే ఆరు నెలల్లో దేశంలోని వివిధ నగరాల్లో లక్ష మందికి పైగా ఆటో, ట్యాక్సీ డ్రైవర్లను ఈ ప్లాట్ఫామ్ మీదికి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు యారీ వ్యవస్థాపకుడు, సీఈఓ హరి ప్రసాద్ తెలిపారు. ఈ కాలంలో 20 లక్షల మంది కస్టమర్లకు సేవలు అందించాలని భావిస్తున్నారు.
డ్రైవర్ నుంచి ఐదు రైడ్స్ తర్వాత ఆరో రైడ్కు రూ.25 వసూలు చేస్తామని.. సాధారణ రైడ్ యాప్ల లాగా ఎటువంటి కమిషన్లను వసూలు చేయమని చెప్పారు. డ్రైవర్లు తమకు అనుకూలమైన సమయంలో పని చేయడానికి వీలు కల్పించనున్నామని, లీగల్ కన్సల్టెన్సీ, డ్రైవర్, కుటుంబ సభ్యులకు బీమా మొదలైన సౌకర్యాలు ఉంటాయని చెప్పారు.

# కాంగ్రెస్‌తో ఫైట్‌కు కేటీఆర్‌స్పై

పరిశోధన చేయకుండా మోసపూరిత వాగ్దానాలను ఎలా ఇస్తామరి ఫైర్ అయ్యారు. ఎలాంటి ప్లానింగ్ లేకుండానే హామీలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

### బీఆర్ఎస్ హామీలు కూడా అవే

ఇదిలా ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు, ఆరు గ్యారంటీల్లోని కొన్ని అంశాలను తీసుకుని బీఆర్ఎస్ కాస్త అటూఇటుగా చేసి మెనిఫెస్టో రూపొందించింది. గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ రూ.500 అంటే బీఆర్ఎస్ రూ.400 అని, రైతుబంధు కాంగ్రెస్ రూ.15 వేలు అంటే, బీఆర్ఎస్ ఐదేళ్లలో రూ.16 వేలు అని, పింఛన్ రూ.4 వేలు అని కాగ్రెస్ పేర్కొంటే, తాము కూడా ఐదేళ్లలలో రూ.5 వేలు ఇస్తామని బీఆర్ఎస్ ఇలా చాలా హామీలను తన మేనిఫెస్టోలో చేర్చింది. అయినా బీఆర్ఎస్‌ను ప్రజలు విశ్వసించలేదు. అప్పటికే వ్యతిరేకత మూటగట్టుకున్న ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పారు. కుటుంబ, అహంకార పూరిత పాలనకు స్వస్తి పలికారు. కాంగ్రెస్ హామీలను తప్పు పడుతున్న కేసీటీఆర్ తాము కూడా అవే హామీలు ఇచ్చామన్న విషయాన్ని మర్చిపోతున్నారు. అదే బీఆర్ఎస్ వస్తే ఎలా అమలు చేసేది అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

# ప్రధాని అభ్యర్థిగా ఖర్గే

తిరస్కరించినట్టు పేర్కొన్నాయి.వాస్తవానికి ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిత్వంపై లోక్‌సభ ఎన్నికల తర్వాతే నిర్ణయిస్తామని బెంగాల్ సీఎం సోమవారం వ్యాఖ్యానించడం గమనార్హం. ఖర్గే దళిత సామాజిక వర్గానికి చెందిన కీలక నేత కావడంతో దీదీ ప్రతిపాదనకు విశేష స్పందన వచ్చినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పట్ల విధానాలను వ్యతిరేకించే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సహా 12 పార్టీలకు చెందిన నాయకులు దీంతో ఏకభవించారని సమాచారం. అయితే, ఖర్గే వారి ఆశలపై నీళ్లు చల్లినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తాను అణగారిన వర్గాల కోసం మాత్రమే పని చేయాలనుకుంటున్నానని చెప్పినట్టు పేర్కొన్నాయి.రాష్ట్రపతి ఎన్నికల సమయంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన రామ్‌నాథ్ కోవింద్, ద్రౌపది ముర్ములపై అభ్యర్థిని నిలబెట్టినందుకు అధికార బీజేపీ నుంచి ప్రతిపక్షం తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. కాంగ్రెస్, ఇతర పార్టీలు దళితులు, గిరిజనులకు వ్యతిరేకమని బీజేపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో బీజేపీకి చెక్ పెట్టేందుకు దీదీ ఖర్గే పేరును వ్యూహాత్మకంగా ప్రతిపాదించినట్టు భోగట్టా. సంఖ్యా బలం లేకుండా ప్రధాని అభ్యర్థిని నిర్ణయించడం సరికాదని ఖర్గే అభిప్రాయపడ్డారు. ముందు గెలిచిన తర్వాత ప్రధాని ఎవరన్నది నిర్ణయిద్దామని చెప్పినట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవాలని, ఎంపీల సంఖ్యను పెంచుకోవాలని కాంగ్రెస్ చీఫ్ అన్నారు. గా,దేశ చరిత్రలో మొదటిసారి ఎంపీలను పెద్ద సంఖ్యలో పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేశారని ఖర్గే వ్యాఖ్యానించారు. ఇది బీజేపీ అహంకారానికి పరాకాష్ట అని ఆయన ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో విపక్ష సభ్యుల బహిష్కరణకు నిరసనగా ఈ నెల 22న దేశవ్యాప్త ఆందోళన నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. సీట్ల సర్దుబాటు అంశంపై కూడా చర్చించినట్టు కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. డిసెంబరు చివరి నాటికి కొలిక్కి వస్తుందని ఆయన చెప్పారు. డిసెంబరు 31కి సీట్ల పంపకాలపై నిర్ణయం తీసుకోనున్నామని తెలిపారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం

కొనసాగుతోన్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రెండు వైపులా భారీ క్యూలైన్లలో జనాలు బారులు తీరారు. ప్రజల సమస్యలను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటున్నారు. ఈరోజు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఉదయం 10 గంటలలోపు హాజరైన వారికి అవకాశం కల్పించారు. అయితే.. అందులో.. అగ్రి గోల్డ్ బాధితులు ఎక్కువగా ఉండటం గమనార్హం. ధరణి, పింఛన్లు, డబుల్ బెడ్ రూం ఇళ్ల లాంటి సమస్యలకు సంబంధించిన బాధితులు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెలంగాణ స్టేట్ ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్, బీఎంఎస్ అనుబంధ టీఎస్‌పీటీఎంఎం ఆధ్వర్యంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణాలపై పునరాలోచన, బస్సుల సంఖ్య తగ్గించడం, ఓలా, ఉబర్, ర్యాపిడ బైక్‌ల అక్రమ వ్యాపారాన్ని నిషేధించడం వంటి డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. త్వరలో ఆటో యూనియన్లతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల ఆటో వాళ్ళు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆ విషయం మా దృష్టికి వచ్చిందని అన్నారు. ఆటో వాళ్లు మా సోదరులే? వాళ్ళకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు. ఆటో వారి విషయంలో ప్రభుత్వం విధాన పరమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అప్పటి వరకు కొంచెం ఓపికగా ఉండాలని సూచించారు. అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వ ఆలోచన ఉంటుందని అన్నారు. ఎవరూ నిరసపడొద్దని, త్వరలోనే మీ సమస్యలకు పరిష్కారం మార్గం చూపుతామని తెలిపారు.

# వైజాగ్ స్టీల్‌పై కేంద్రం గుడ్ న్యూస్

అంగీకారం ఇచ్చిందని గుర్తుచేశారు.అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు విస్తృత సంప్రదింపులు అవసరమని భావిస్తున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి కరాడే తెలిపారు. తద్వారా సంప్రదింపుల తర్వాతే ఈ ప్రక్రియ ముందుకు తీసుకెళ్తామని ఆయన క్లారిటీ ఇచ్చారు. దీంతో ఎన్నికలు పూర్తయ్యే వరకూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కేంద్రం పక్కనబెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ విశాఖలో కార్మికులు, ఉద్యోగులు నిత్యం ఆందోళనలు చేస్తున్నారు. దీంతో ఇక్కడ కాస్తో కూస్తో క్యాడర్ కలిగిన బీజేపీ ఇబ్బందుల్లో పడుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిచిపోయేలా చర్చలు జరుపుతున్నట్లు తాజాగా వెల్లడించారు. ఇప్పుడు కేంద్రమంత్రి ఇచ్చిన సమాధానంతో పూర్తి స్పష్టత వచ్చినట్లయింది.

# పార్లమెంట్ చరిత్రలో తొలిసారి

వీరిలో కాంగ్రెస్ ఎంపీలు శశి థరూర్, కార్తి చిదంబరం, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, ఫరూక్ అబ్దుల్లా, డింపుల్ యాదవ్, మనీశ్ తివారీ తదితరులు ఉన్నారు. దీనిపై ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ 'సభలోకి ప్లకార్డులు తీసుకురాకూడదనే నిబంధన ఉంది ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో ఓటమితో వారు (విపక్షాలనుద్దేశిస్తూ) నిరాశ చెందారు. అందుకే ఇలాంటి విపరీత చర్యలకు పాల్పడుతున్నారు' అని ధ్వజమెత్తారు.

సోమవారం ఏకంగా 78 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. లోక్‌సభలో గతవారం 13 మంది, సోమవారం మరో 33 మంది సభ్యులు సస్పెండ్ అయ్యారు. తాజా సంఖ్యతో కలిపి ఇప్పటి వరకు లోక్‌సభలో 95 మందిపై వేటు పడినట్టయ్యింది. మరోవైపు, రాజ్యసభలో ఇప్పటి వరకు 46 మంది సభ్యులను సస్పెండ్ చేశారు. దీంతో ఈ శీతాకాల సమావేశాల్లో ఇప్పటి వరకు మొత్తం 141 మంది విపక్ష ఎంపీలపై చర్యలు తీసుకున్నట్లైంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబరు 22తో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో బిల్లుల ఆమోదించుకోవడానికి అధికార పక్షం కుట్రపూరితంగా తమ ఎంపీలను సస్పెండ్ చేసిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. పాలక పక్షం మాత్రం ఇది తీవ్రమైన అంశమే కానీ, దీనిపై పార్లమెంట్‌లో చర్చ అవసరం లేదని చెబుతోంది.

# వైఎస్ఆర్‌సీపీలో టిక్కెట్ల కౌన్సెలింగ్

ఇవ్వనున్నారు. మరి కొందరు ఎమ్మెల్యేలను ఎంపీలుగా పంపించేందుకు వైసీపీ అధినేత ప్లాన్ చేస్తున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలతో సీఎం జగన్ మోహన్ రెడ్డి వరుసగా సమావేశం అవుతున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేతో భేటీ అయ్యారు.సీఎం క్యాంప్ ఆఫీస్ నుంచి ఎమ్మెల్యేలకు ఫోన్లు రావడంతో వారు టెన్షన్ కు గురి అవుతున్నారు. మంగళవారం క్యాంప్ ఆఫీసుకు వచ్చిన వారిలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి రూరల్, పిఠాపురం, పత్తిపాడు, జగ్గం పేట, పి.గన్నవరం, రామచంద్రాపురం నేతలు న్నారు.

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం, పోలవరం, ఉండి, ఉంగుటూరు ఎమ్మెల్యేలకు టిక్కెట్ కష్టమని చెప్పేందుకు పిలిచినట్లుగా చెబుతున్నారు. ఉమ్మడి కృష్ణాలో విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, అవనిగడ్డ, పెడన నియోజకవర్గాల అభ్యర్థులకు కౌన్సెలింగ్ జరుగుతోంది. వీరందరికీ టిక్కెట్ డౌటేనని చెబుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా దర్శి, ఉమ్మడి గుంటూరు జిల్లా పొన్నూరు, ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుగొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలకకూ క్యాంప్ ఆఫీస్ నుంచి ఫోన్లు వచ్చినట్లుగా చెబుతున్నారు.

కొంత మందికి సరిగ్గా పని చేసుకోమని వార్నింగ్ ఇచ్చేందుకు సీఎం జగన్ పిలుస్తున్నారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయానికి కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు వెళ్లారు. కాగా, ఇప్పటికే రాయలసీమకు చెందిన మరికొందరు నేతలు సీఎం క్యాంప్ ఆఫీస్ కు వెళ్లారు. సీఎం జగన్ క్యాంప్ ఆఫీసుకు పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, ఎమ్మెల్యే కిలారు రోశయ్య, ఉమ్మారెడ్డిలతో పాటు మంత్రి ఉషశ్రీ చరణ్ కు కూడా పిలుపు రావడంతో ఆమె కూడా వెళ్లారు. వీరిలో ఎంత మందికి టిక్కెట్లు నిరాకరిస్తారన్నది సస్పెన్స్ గా మారింది.

# న్యూఇయర్ వేడుకలపై కఠిన ఆంక్షలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) న్యూ ఇయర్ వేడుకలకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం సిద్ధమవుతోంది. పార్టీల కోసం యువత రకరకాల ప్లాన్లు వేసుకుంటున్నారు. అయితే ఈ క్రమంలోనే వేడుకలపై హైదరాబాద్ పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. రాత్రి ఒంటి గంటలోపే వేడుకలు ముగించాలని పోలీసులు సూచించారు. వేడుకల కోసం ఈవెంట్ నిర్వాహకులు 10 రోజుల ముందుగానే పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఈవెంట్‌లోనూ సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని వేడుకల్లో 45 డెసిబుల్స్ కంటే ఎక్కువ శబ్దం రాకుండా చూసుకోవాలంటూ హైదరాబాద్ పోలీసులు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

### పోలీసులు జారీ చేసిన మార్గదర్శకాలు

- న్యూఇయర్ వేడుకలకు రాత్రి 1 గంట వరకు ముగించాలి
- ఈవెంట్ నిర్వహకులు 10 రోజుల ముందుగానే పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి
- ప్రతీ ఈవెంట్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరి
- ఈవెంట్స్‌లో సెక్యూరిటీ తప్పనిసరి
- అశ్లీల నృత్యాలకు అనుమతి లేదు
- 45 డెసిబుల్స్ శబ్దం కంటే ఎక్కువ శబ్దం ఉండొద్దు
- కెపాసిటీ మించి పాసులు ఇవ్వొద్దు
- పార్కింగ్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి
- సాధారణ పౌరులకు ట్రాఫిక్ సమస్య కల్పించొద్దు
- లిక్కర్ ఈవెంట్స్‌లో మైనర్లకు అనుమతి లేదు
- న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు
- సమయానికి మించి లిక్కర్ సరఫరా చేయొద్దు
- తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు
- డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టు పడితే రూ.10 వేల జరిమానాతో పాటు 6 నెలల జైలు శిక్ష, అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్.

# తెలంగాణలో 20 మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్ మాజీ సీపీ సీవీ ఆనంద్‌కు కూడా కీలక బాధ్యతలు అప్పగించింది ప్రభుత్వం. అయితే ప్రస్తుతం ఇంఛార్జ్ డీజీపీగా ఉన్న రవిగుప్తకు పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించింది రేవంత్ సర్కార్. ఇక మాజీ డీజీపీ అంజనీ కుమార్ రోడ్ సేఫ్టీ డీజీగా బదిలీ చేసింది. హైదరాబాద్ మాజీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఏసీబీ డీజీగా ప్రభుత్వం నియమించింది. ఇక రాజీవ్ రతన్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా బదిలీ చేయగా అభిలాష్ బిస్తాను అడిషనల్ డీజీ తెలంగాణ పోలీస్ అకాడమీకి బదిలీ చేసింది. సౌమ్య మిశ్రాను జైళ్ల శాఖ అడిషనల్ డీజీగా ఉమెన్స్ సేఫ్టీలో ఉన్న షికా గోయల్‌ను సీఐడీ అడిషనల్ డీజీగా బదిలీ చేసింది ప్రభుత్వం. మరోవైపు సీఐడీ చీఫ్‌గా ఉన్న మహేష్ భగవత్‌ను రైల్వే అండ్ రోడ్ సేఫ్టీ అడిషనల్ డీజీగా నియమించింది. ఇంటిలిజెన్స్ చీఫ్‌గా ఉన్న అనిల్ కుమార్‌ను తెలంగాణ ప్రొటెక్షన్ ఫోర్స్ అడిషనల్ డీజీగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.నిన్న (డిసెంబర్ 18న) కూడా పది మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పీ విశ్వప్రసాద్‌ను అడిషనల్ ట్రాఫిక్ కమిషనర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ సిట్, క్రైమ్ జాయింట్ సీపీగా ఏవీ రంగనాథ్, వెస్ట్ జోన్ డీసీపీగా ఎస్ఎం విజయ్‌కుమార్, హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా జోయల్ డేవిస్, హైదరాబాద్ సీసీఎస్ డీసీపీగా ఎన్ శ్వేత, నార్త్ జోన్ డీసీపీగా రోహిని ప్రియదర్శిని, సిటీ ట్రాఫిక్-1 డీసీపీగా ఎల్ సుబ్బారాయుడును బదిలీ చేస్తూ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది.

# ఢిల్లీలో కొత్త తెలంగాణ భవన్

విషయంలో కేంద్రం చూపించిన పరిష్కారానికి తెలంగాణ సర్కార్ అంగీకరించే అకాశం ఉంది. గతంలో ఢిల్లీలో అశోక రోడ్ లోని ఏపీ-తెలంగాణ భవన్ తమకే కావాలని గత తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ, ఏపీ అధికారుల ముందు తెలంగాణ అధికారులు ప్రతిపాదనలు ఉంచారు. హైదరాబాద్ హౌస్ కి అనుకొని ఉన్న స్థలంతో తెలంగాణ ప్రజలకు భావోద్వేగ సంబంధాలున్నాయని గతంలో హోంశాఖ, ఏపీ అధికారులకు తెలంగాణ అధికారులు తెలిపారు. ఉమ్మడి ఏపీ- తెలంగాణ భవన్, శబరి బ్లాక్, రోడ్డు, నర్సింగ్ హాస్టల్ సహా 12 ఎకరాల పైగా భూమి తమకు చెందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షగా హోంశాఖ, ఏపీ అధికారులకు తెలంగాణ అధికారులు తెలిపారు. 58:42 నిష్పత్తిలో ఏపీకి దక్కాల్సిన భూమికి మార్కెట్ ధర ప్రకారం ధర చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఏపీ అధికారులకు తెలంగాణ అధికారులు తెలిపారు.

### ఖాళీ స్థలం తెలంగాణ తీసుకోవాలని కేంద్రం సూచన

గతంలో ఏపీ భవన్ ఏపీకేనని, ఖాళీ స్థలాన్ని తెలంగాణ తీసుకోవాలని కేంద్ర హోంశాఖ తెలిపింది. ఉమ్మడి ఆస్తుల విభజనపై సమావేశం తర్వాత గత ఏప్రిల్ 26న కేంద్ర హోంశాఖ సమావేశం మినిట్స్ విడుదల చేసింది. పటోడి హౌస్ 7.64 ఎకరాల స్థలాన్ని తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర హోంశాఖ ప్రతిపాదించింది. శబరి బ్లాకు, గోదావరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్ బ్లాక్ లను 12.09 ఎకరాలు ఏపీకి ఇవ్వాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనతో ఏపీ, తెలంగాణ జనాభా నిష్పత్తికి అనుగుణంగా రెండు రాష్ట్రాలకు వాటా దక్కుతుందని తెలిపింది. చాలా తక్కువ తేడా ఉంటుందని, అవసరమైతే ఏపీ ప్రభుత్వం కొంత రియంబర్స్ మెంట్ చేస్తుందని కేంద్ర హోంశాఖ పేర్కొంది.

### కేంద్రం ప్రతిపాదనకు ఏపీ అంగీకారం

కేంద్ర ప్రతిపాదన ఆచరణ యోగ్యంగా ఉందని ఏపీ ప్రభుత్వం తెలిపింది. గతంలో కేసీఆర్ సర్కార్ ఇంకా ఏమీ చెప్పలేదు. ఇప్పుడు రేవంత్ సర్కార్ ఆమోదం తెలియచేయడం ఖాయమయింది. ఢిల్లీలోని అశోకా రోడ్డుతో పాటు శ్రీమంత్ మాధవరావు సింధియా మార్గ్ లో కలిపి రెండు రాష్ట్రాలకు ఉమ్మడిగా 19. 733 ఎకరాల భూమి ఉంది. అశోకా రోడ్డులోని 8. 726 ఎకరాల్లో ఏపీ-తెలంగాణ భవన్ ఉంది. ఉమ్మడి భవన్ లో ఏపీ వాటా 4.3885 ఎకరాలు, తెలంగాణ వాటా 4.3375 ఎకరాలుగా ఉంది. 0.511 ఎకరాల రోడ్డులో రెండు రాష్ట్రాలకు చెరో 0.2555 ఎకరాలు ఉంది.

## క్రీడాకారునికి ఆర్థిక సహాయం చేసిన

# ఎమ్మెల్యే పాయం



**మణుగూరు** మణుగూరు మండలంలోని కూనవరం గ్రామానికి చెందిన పాటి నాగరాజు గారి కుమారుడు పాటి సిద్ధివిగ్నేశ్వర్ జూనియర్ నేషనల్ ఫుట్ బాల్ గాఉఈ క్రీడకు మణుగూరు నుండి ఎంపికైనందున తన ఆర్థిక స్థోమత బాలేదని తెలుసుకొని ఈరోజు ఎమ్మార్వో ఆఫీస్ లో క్రీడాకారుడిని అభినంధించి ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేసారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో జాబితా సిద్ధం చేసిన జగన్...

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులుగా రెండో జాబితాలో పలువురి పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది... మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను అనకాపల్లి నుంచి యలమంచిలికి పంపుతారని తెలుస్తోంది. అలాగే కొవ్వూరు (ఎస్సీ) ఎమ్మెల్యే, హోంమంత్రి తానేటి వనితను గోపాలపురం (ఎస్సీ)కి బదిలీ చేసే యోచనలో ఉంది. మంత్రి.. అమలాపురం ఎమ్మెల్యే పినిపె విశ్వరూ?పను తప్పిస్తారని అంటున్నారు. ఆ స్థానంలో అమలాపురం ఎంపీ చింతా అనూరాధను బరిలోకి దించే అవకాశాలున్నాయి. మంత్రులు జోగి రమేశ్ (పెడన), అంబటి రాంబాబు (సత్తెనపల్లి)ను వేరే స్థానాలకు పంపుతారని ప్రచారం జరుగుతోంది. ఆలూరు ఎమ్మెల్యే, మంత్రి గుమ్మనూరి జయరాం స్థానాన్ని మార్చటం లేదా లోక్‌సభ అభ్యర్థిగా పంపే అవకాశం ఉంది. పిఠాపురం ఎమ్మెల్యే పి.దొరబాబును తప్పించి కాకినాడ ఎంపీ వంగా గీతకు టికెట్ ఇవ్వొచ్చని తెలుస్తోంది. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని లోక్‌సభకు పంపే అవకాశాలున్నాయి.

# కాంగ్రెస్ పార్టీ నూతన నియామకం



**కోరుట్ల :** కాంగ్రెస్ పార్టీ మండలంలో నూతన నియామకం చేపట్టారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మండల ప్రధాన కార్యదర్శిగా ఎండి. జానీల్ ,అలాగే సర్వరాజ్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా తోట నర్సయ్య లను నియామకం చేసినట్లు నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు తెలిపారు.ఈ సందర్భంగా నూతన నియామకమైన ఎండి జానీల్,తోట నర్సయ్య లు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మండల అధ్యక్షులు కొంతం రాజం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో అందరి సహకారంతో, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు...

**- కావలి కాలువకు 400. క్యూసెక్కుల నీరు విడుదల...**

**- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి...**



**సంగం** సంగం కావలి కాలువ రెగ్యులేటర్ నుండి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి కాలువకు 400 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి రైతులు, నాయకులతో కలిసి ఆయన నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు కే రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని సాల్వ్ కప్పి సత్కరించారు. అనంతరం కావలి కాలువ రెగ్యులేటర్ పరిసర ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి కాలువ ఆయకట్టు పరిధిలో ఉన్న ప్రతీ ఎకరాకు సాగునీరు అందించే చర్యలు చేపడుతున్నామని అన్నారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు పడటం తో సోమశిల డ్యాంకి ..పలు చెరువులకు నీరు చేరాయని అన్నారు.దేవుడు దయ వలన మరలా మరోసారి వర్షాలు పడితే రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు.సాగునీరు పుష్కలంగా ఉండటం తో డెల్టాతో పాటు నాన్ డెల్టాకు పంటలు పండించుకునే అవకాశం రావడం సంతోషకరంగా ఉందని అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలలో రాష్ట్రం లో సాగు నీటి కొరత ఉండదనిపేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో కరువు తాండవిస్తుందని ఎద్దేవా చేశారు.రైతులు సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుని పంటలు పండించుకోవాలనిసూచించారు.అడిగిన వెంటనే కావలి కాలువకు సాగు నీరు అందించిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కి,జిల్లా కలెక్టర్,ఇరిగేషన్ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం వైసీపీ నాయకులు,రైతులు, పాల్గొన్నారు.

# అంగన్వాడీల బిక్షాటన..



**చాగలమర్రి** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని గత ఏడు రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇందుకు నిరసనగా అంగన్వాడీలు బుధవారం దీక్ష శిబిరం నుంచి పురవీధులలో భిక్షాటన చేసి వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2019 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడి న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని, తెలంగాణ కన్నా అదనంగా వేయి రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిన జగనన్న హామీలను విస్మరించి అంగన్వాడీల పై చిన్నచూపు చూస్తున్నారు అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పీఠం ఎక్కిన ప్రజా ప్రతినిధులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా స్వేచ్ఛాయుత హక్కులను కాలరాస్తూ దౌర్జన్యాలకు పాల్పడడం సరి కాదన్నారు. తాళాలు పగలగొట్టి దౌర్జన్యంగా అంగన్వాడి కేంద్రాల్లోకి చొరబడి సచివాలయ సిబ్బందితో అంగన్వాడి నిర్వహణ నిర్వహించడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకురాలు సుజాత ఇందుమతి, గుర్రమ్మ, సిఐటియు నాయకురాలు పద్మ,,నాగమణి, రజిని,,రామ సుబ్బమ్మ వివిధ గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడి సహాయకులు పాల్గొన్నారు.

# సీటు ఇవ్వకపోయిన ఇబ్బందేమి లేదు'

**- జగనన్న సైనికురాలిని: మంత్రి రోజా**



**అమరావతి :** ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార వైసీపీ నాయకుల్లో గుబులు పుడుతుంది. ఆ పార్టీ అధినేత ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యేల మార్పునకు పెద్ద ఎత్తున కసరత్తు చేస్తుండడంతో వారిలో ఆందోళన వ్యక్తమవుతుంది. ఇప్పటికే పదుల సంఖ్యలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు రాబోయే ఎన్నికల్లో అవకాశం ఇవ్వడం లేదని తేల్చి చెప్పారు.దశల వారీగా ఎమ్మెల్యేలను పిలిచి ఈ విషయం చెబుతుండడంతో ఎక్కడా తమ వంతు వస్తుందేమోనన్న భయం ఛాయలు వైసీపీ ఎమ్మెల్యేలలో స్పష్టంగా కనిపిస్తుంది. తాజాగా ఏపీ టూరిజం, క్రీడల శాఖ మంత్రి రోజా సెల్వమణి కూడా టికెట్ రావడం లేదన్న ప్రచారంపై స్పందించారు. మంగళవారం తిరుమలలోని శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.నగరి నియోజకవర్గం నుంచి సీటు రావడం లేదన్న వ్యాఖ్యలపై స్పందించారు. 'తనకు సీటు ఇవ్వకపోయిన ఇబ్బందేమి లేదు. తాను జగనన్న సైనికురాలిని. జగనన్న కోసం ప్రాణాలైన ఇవ్వడానికి రెడీగా ఉన్నా. ఈ విషయం అనేక సందర్భాల్లో చెప్పా. నగరిలో ఎవరికి టికెట్ ఇచ్చిన ఇబ్బంది ఏమీ లేదని' పేర్కొన్నారు. తనకు సీటు ఉందో లేదో నన్న విషయం కార్యకర్తలకు, నాయకులకు తెలుసునని వెల్లడించారు. తనకు సీటు లేదని మీరు(మీడియా) ఆనందపడినా ఇబ్బంది ఏమీ లేదని అన్నారు.

# విజువల్ వండర్‌గా హను-మాన్

## మూవీ అంచనాలు పెంచేలా అద్భుతంగా ట్రైలర్

జాంబీరెడ్డి సినిమా తర్వాత తేజ సజ్జా , ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం హను-మాన్ విజువల్ వండర్‌గా ఉండనుంది. ఈ మూవీ విజువల్స్‌ను బట్టి ఇది అర్థం అవుతోంది. ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్, పాన్ వరల్డ్ సూపర్ హీరో సినిమాగా ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తోన్న ఈ చిత్రం టీజర్ ఇటీవల విడుదలవగా అద్భుతమైన స్పందన వచ్చింది. ఇందులోని విజువల్స్, గ్రాఫిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అయి జాతీయ స్థాయిలో సినిమాపై హైప్ వచ్చింది. అదేవిధంగా ఇప్పటివరకు రిలీజ్ చేసిన మూడు పాటలు ఒకదాన్ని మించి మరోటి సక్సెస్ సాధించాయి. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ కూడా అద్భుతంగా ఉంది. ఇంతవరకు మనం ఏ చిత్రంలో చూడని విధంగా అద్భుతమైన గ్రాఫిక్స్, విజువల్స్‌తో మెస్మరైజ్ చేశారు. అదేవిధంగా విలన్ పాత్రధారిని కూడా హాలీవుడ్ సూపర్ హీరోస్ స్థాయిలో మేకోవర్ చేయించిన విధానం, తమ్ముడి కోసం అక్క వరలక్ష్మి అడ్డు నిలవడం వంటి కొన్ని ఆసక్తికర సన్నివేశాలతో సినిమాపై హైప్స్ భారీగా పెరిగేలా చేశారు. సంక్రాంతికి విడుదల అవుతున్న 6 పెద్ద సినిమాలతో పోటీగా వస్తున్న ఈ హనుమాన్ చిత్రమే ఖచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని ట్రైలర్‌ను చూస్తూంటేనే అర్థమవుతుంది. సంక్రాంతికి విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్ ఇటీవలే ప్రారంభించగా మంగళవారం ఉదయం 3 నిమిషాల 28 సెకండ్స్ నిడివితో థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేశారు. తేజ సజ్జా సరసన అమృత అయ్యర్ కథానాయికగా, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్‌గా చేస్తున్నారు. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ



సౌరభ్ త్రయం సంగీతం అందించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. హను-మాన్ సినిమాను జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ సినిమాగా విడుదల చేస్తున్నారు. ఇప్పుడు ఈ వార్తే మన దేశ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే విడుదలైన టీజర్,మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. పవర్‌ఫుల్ డైలాగ్స్.. అద్భుతమైన విజువల్స్‌తో ట్రైలర్ అదిరిపోయింది. క్వాలిటీ విషయంలో ప్రశాంత్ వర్మ ఎక్కడా రాజీ పడనట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. 'యతో ధర్మ స్తతో హనుమ..యతో హనుమ..స్తతో జయ'అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభం అవుతుంది. పల్లెటూరిలో ఉండే హీరోకి ఒక స్పెషల్ పవర్ ఉండడం.. విలన్(వినయ్ రాయ్) ఆ పవర్ కోసం ప్రయోగాలు చేయడం.. హీరో గురించి తెలిసి అతన్ని చంపేందుకు ప్రయత్నిస్తే హనుమంతుడు ఎలా కాపాడాడు? అసలు హీరోకి ఉన్న స్పెషల్ పవర్ ఏంటి? మామూలు వ్యక్తికి ఆ పవర్స్ ఎలా వచ్చాయి? రాక్షససంహారం చేయడానికి హనుమంతుడు ఏం చేశాడు? అనేది ఈ సినిమా కథ అని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. 'పోలేరమ్మ మీద ఒట్టు..నా తమ్ముడి మీద చేతులు పడితే ఒక్కొక్కరికి టెంకాయలు పగిలిపోతాయి' అని వరలక్ష్మి శరత్ కుమార్ చేస్నే ÷ట్ సీన్ ట్రైలర్‌కి స్పెషల్ అట్రాక్షన్.

'నీకు కనబడుతుంది ఒకడి ఉన్మాదం మాత్రమే కానీ దాని వెనుక ఒక ఉపద్రవం దాగిఉంది', 'కలియుగంలో ధర్మంకోసం పోరాటే ప్రతి ఒక్కరి వెంట ఉన్నాడు.. నీ వెంటా ఉన్నాడు..మానవాళి మనుగడను కాపాడుకోవడం కోసం నీ రాక అనివార్యం హనుమా' లాంటి

## "రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి" నుండి
# శృంగార గీతం "ధిర ధిరన" లిరికల్ వీడియో విడుదల



తన్విక అండ్ మొక్షిక క్రియేషన్స్ పతాకంపై నూతన తారలు రవితేజ నున్న హీరోగా, నేహ జురెల్ హీరోయిన్ గా రూపొందుతున్న చిత్రం 'రాజు గారి అమ్మాయి - నాయుడు గారి అబ్బాయి'. సత్య రాజ్ దర్శకునిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి రామిసెట్టి సుబ్బారావు, ముత్యాల రామదాసు నిర్మాతలు. యువ ప్రతిభావంతులు కలిసి రూపొందిస్తున్న "రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి" చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన "ఐ లవ్ యు" గీతం ప్రేక్షకులను కట్టిపడేసింది. తాజాగా ఈ చిత్రం నుంచి శృంగార గీతం "ధిర ధిరన" లిరికల్ వీడియో విడుదలైంది.ప్రముఖ సంగీత దర్శకుడు కోటి తనయుడు రోషన్ సాలూరి ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం చేయటం విశేషం. రోషన్ సాలూరి స్వరపరిచిన "ధిర ధిరన" గీతం ఆకట్టుకుంటోంది. సాహితి చాగంటి ఆలపించిన ఈ పాటకు రెహమాన్ సాహిత్యం అందించారు. రోషన్ సాలూరి మధురమైన సంగీతానికి సాహితి చాగంటి గాత్రం, రెహమాన్ సాహిత్యం తోడై పాట మరింత అందంగా మారింది. లిరికల్ వీడియోలో నాయికా నాయకుల మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. థియేటర్లలో ఈ సాంగ్ యువత మనసు దోచుకోవడం ఖాయమనిపిస్తోంది."రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి" చిత్ర కథాంశం, ఈ తరం సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుందని చిత్ర బృందం చెబుతోంది. ఇప్పటికే విడుదలైన 'రాజుగారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి' టీజర్ మెప్పించింది. ప్రేక్షకులలో ఈ సినిమాపై ఉన్న ఆసక్తిని రెట్టింపు చేయడానికి ఈ చిత్రం యొక్క ట్రైలర్ త్వరలో విడుదల కానుంది. ఈ చిత్రం కొద్ది రోజులలో థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.

## సుహాస్, సంకీర్తన విపిన్ హీరో హీరోయిన్లుగా
# దిల్ రాజు ప్రొడక్షన్స్ నెం.4 చిత్రం ప్రారంభం



విలక్షణమైన పాత్రలతో నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకున్న 'కలర్ ఫొటో' ఫేమ్ సుహాస్ కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.4 చిత్రంగా సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తున్నారు. సంకీర్తన విపిన్ కథానాయిక. ప్రముఖ నిర్మాత శిరీష్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రశాంత్ నీల్ క్లాప్ కొట్టారు. అనీల్ రావిపూడి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, బలగం వేణు గౌరవ దర్శకత్వం వహించారు. దిల్ రాజు, శిరీష్ స్క్రిప్ట్‌ను అందించారు.బలగం వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఆకాశం దాటి వస్తావా రెండో చిత్రంగా రూపొందుతోంది. రీసెంట్‌గా ఆశిష్‌తో మూడో సినిమాను స్టార్ట్ చేశారు. ఇప్పుడు సుహాస్ కథానాయకుడిగా నాలుగో సినిమా ప్రారంభమైంది. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ దిల్ రాజు ప్రొడక్షన్స్ వైవిధ్యమైన సినిమాలతో దూసుకెళ్తోంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని చిత్ర యూనిట్ సభ్యులు తెలియజేశారు.నటీనటులు:సుహాస్, సంకీర్తన విపిన్, రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, గోపరాజు మరణ, మురళీ శర్మ, రఘుబాబు, పృథ్వీ, శివన్నారాయణ, రూప లక్ష్మి, విజయ లక్ష్మి తదితరులు.

## కొత్తవాళ్లతో
# రాచరికం



చిల్ బ్రోస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై ఈశ్వర్ నిర్మిస్తున్న చిత్రం 'రాచరికం'. విజయ్ శంకర్ హీరోగా, అప్సరా రాణి హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ మూవీకి సురేష్ లంకలపల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత రాజ్ కందుకూరి క్లాప్ కొట్టగా.. నిర్మాత డీఎస్ రావు కెమెరా స్విస్ ఆన్ చేశారు. అనంతరం నిర్మాత ఈశ్వర్ స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ చిత్రానికి వెంగి సంగీతాన్ని అందిస్తుండగా, కెమెరా మెన్ గా ఆర్య సాయి కృష్ణ, జేపీ ఎడిటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దర్శకుడు సురేష్ లంకలపల్లి మాట్లాడుతూ.. 'చిల్ బ్రోస్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ మీద రాచరికం అనే సినిమాను




తీస్తున్నాము. ఈ మూవీ గ్లింప్స్ ప్రస్తుతం మంచి రెస్పాన్స్ దక్కించుకుందని,. గ్లింప్స్‌లో వెంగి ఇచ్చిన మ్యూజిక్ బాగుంది. ప్రతీ పాత్రకు ఇంపా÷-ట్గ÷న్స్ ఉందని, నాకు సహకరించిన టీంకు, మా ఈవెంట్‌కు గెస్టులుగా వచ్చిన రాజ్ కందుకూరి, డీఎస్ రావులకు థాంక్స్' అని అన్నారు. నిర్మాత ఈశ్వర్ మాట్లాడుతూ.. 'దర్శకుడు సురేష్‌తో ఆరు నెలలుగా ప్రయాణించామని సినిమా అద్భుతంగా వస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుంటోందని, సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్ అన్నారు. ఈ మూవీ తరువాత ఇందులో పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది' అని అన్నారు.

# సినిమాలోకి నీహారిక రీ ఎంట్రీ

తెలుగువారికి పరిచయం అక్కరలేని పేరు నిహారిక కొణిదెల. నాగబాబు కూతురుగా వెబ్ సిరిస్‌లతో, గేమ్ షో లతో ఇప్పటికే సుపరిచితమైన ఈ అమ్మడు ఒక మనసు సినిమాతో వెండితెర ప్రవేశం కూడా చేసింది. ఆ తర్వాత మరో రెండు చిత్రాలు చేసి సినిమాలలకు ఫుల్ స్టాప్ పెట్టింది. అనంతరం పెళ్లి చేసుకోవడం, విడాకులు తీసుకోవడం చకచకా అయిపోయాయి. ఆపై నిర్మాతగా మారి ఓటీటీకి వెబ్ సిరీస్, సినిమాలు నిర్మించింది. తాజాగా నిహారికా సినిమాలోకి రీ ఎంట్రీ ఇస్తుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.సోమవారం అమె జన్మదినం సందర్భంగా సిక్స్ సినిమాస్ సంస్థ నిర్మిస్తున్న 'వాట్ ద ఫిష్' చిత్రంలో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్న అష్టలక్ష్మి అకా ఏయస్ హెచ్ పాత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేశారు. ఇందులో నిహారిక స్టైలిష్ గా నడుస్తూ కనిపించింది. ఈ పాత్రని యూనిక్‌గా డిజైన్ చేసినట్లు దర్శకుడు చెప్పారు. ఈ సినిమాతో వరుణ్ కోరుకొండ దర్శకుడిగా పరిచయమవుతుండగా శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా 10 నెలల క్రితంమొదటిసారి ఈ సినిమా టైటిల్ ను వాట్ ది ఫిష్ ప్రకటించగా, ఈ యేడాది మే నెలలో మనోజ్ జన్మదినం సందర్భంగా ఫస్ట్ లుక్ తో మరో గ్లింప్స్ విడుదల చేసి 'వాట్ ద ఫిష్' అంటూ సినిమా ట్యాగ్ లైన్ మార్చారు. ఆ తర్వాత వెన్నెల కిషోర్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. మళ్లీ ఇన్నాళ్లకు దాదాపు 6 నెలల తర్వాత నిహారికా ఆన్ ది బోర్డ్ అంటూ ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో మరోసారి ఈ సినిమా ట్రెండింగ్ లోకి వచ్చింది. నిహారిక ఫస్ట్ లుక్ విడుదల సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఎక్కడా మంచు మనోజ్ పేరు ప్రస్తావన లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశం గా మారింది. సోషల్ మీడియాల్లోనూ ఎక్కడా ఆయన పేరు కనబడలేదు అఖరుకు చిత్ర నిర్మాతలు మనోజ్ పేరును కూడా ట్యాగ్ చేయకపోవడం వెనకాల మతలబేంటి అనే విషయం తెలియాల్సి ఉంది. ఈ సినిమా నుంచి మనోజ్ ఏమైనా తప్పుకున్నాడా, నిహారికా హీరోయినా లేక ప్రధాన పాత్ర చేస్తుందా, అనే చాలా విషయాలపై క్లారిటీ రావాల్సి ఉంది. పాన్ ఇండియాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని త్వరలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి చిత్ర నిర్మాతలు విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ సన్నాహాలు చేస్తున్నారు.



# డంకీ వర్సెస్ సలార్

## ప్రీ రిలీజ్ బిజినెస్‌లో పోటాపోటీ

రెండు ప్యాన్ ఇండియా చిత్రాలు ఒకేసారి బాక్సాఫీస్‌పై దండయాత్ర చేస్తే.. ఒక్కొక్కసారి రెండిటికీ సరిపడా కలెక్షన్స్ రాలేని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే ప్యాన్ ఇండియా చిత్రాలకు కనీసం రెండు వారాల గ్యాప్ ఉండేలా చూసుకుంటున్నారు. కానీ 'డంకీ', 'సలార్' విషయంలో అలా జరగడం లేదు. కేవలం ఒకే రోజు గ్యాప్‌లో ఈ రెండు సినిమాలు థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్నాయి. దీంతో 'సలార్ వర్సెస్ డంకీ' పోటీ మొదలయ్యింది. అందుకే వీటి ప్రీ రిలీజ్ బిజినెస్‌పై ఫ్యాన్స్ దృష్టిపెట్టారు. ఇండియాలో మాత్రమే కాదు.. ఓవర్సీస్‌లో కూడా 'సలార్ వర్సెస్ డంకీ' పోటీ నడుస్తోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన 'సలార్', రాజ్‌కుమారీ హిరానీ దర్శకత్వంలో షారుఖ్ ఖాన్ నటించిన 'డంకీ'.. ఈ రెండిటిపై మూవీ లవర్స్‌లో భారీ అంచనాలే ఉన్నాయి. 'సలార్'కంటే ఒకరోజు ముందే 'డంకీ' విడుదల అవుతుంది. అంటే 'సలార్'కంటే 'డంకీ'నే ఎక్కువ రిస్క్ తీసుకోనుంది. ఒకవేళ ముందు విడుదలయిన సినిమా కాస్త నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా.. ప్రేక్షకులు వెంటనే 'సలార్'కు షిఫ్ట్ అయిపోతారు. ప్రస్తుతం ఇండియాలోని ప్రీ రిలీజ్ బిజినెస్ విషయంలో ఏ సినిమా లెక్కలు ఎంత అనే వివరాలు బయటికొచ్చాయి. ఇండియాలో ఫేమస్ స్క్రీన్స్ అయిన పీవీఆర్, ఐనాక్స్, సినీపొలీస్‌లలో ఎన్ని టికెట్స్ బుక్ అయ్యాయి. వాటి వల్ల ఎన్ని కలెక్షన్స్ వచ్చాయి అనే




వివరాలు సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నాయి. 'డంకీ' విషయానికొస్తే.. రూ.2.22 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగింది. ఇండియాలో మొత్తంగా 'డంకీ' ప్రీ రిలీజ్ బిజినెస్ రూ.4.32 కోట్లకు చేరుకుంది. ఇక 'డంకీ' అమెరికా బాక్సాఫీస్ విషయానికొస్తే.. మొదటిరోజే 267,100 డాలర్లు అంటే దాదాపు రూ.2.24 కోట్లు కలెక్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే 'సలార్‌రూ.1.29 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగింది. ప్రముఖ స్క్రీన్స్ వల్ల 'సలార్'కు రూ.2.18 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగింది. ఇక దేశవ్యాప్తంగా 'సలార్'కు 252600 టికెట్లు ప్రీ బుకింగ్ జరిగాయి. దీని వల్ల రూ.6.49 కోట్ల ప్రీ రిలీజ్ కలెక్షన్స్‌ను సాధించింది 'సలార్'. దీన్ని బట్టి చూస్తే ఇండియా వ్యాప్తంగా 'డంకీ' ప్రీ రిలీజ్ కలెక్షన్స్‌తో పోలిస్తే.. 'సలార్' కాస్త తక్కువలో ఉంది. ఇక అమెరికా విషయానికొస్తే.. 'సలార్' తన జెండాను ఎగరేస్తోంది. ఇప్పటికే అమెరికాలో 1,201,511 డాలర్ల ప్రీ రిలీజ్ కలెక్షన్స్‌ను సొంతం చేసుకుంది ఈ సినిమా. అంటే దాదాపుగా రూ.9.99 కోట్లు. యూఎస్‌లోనే 472 లొకేషన్స్‌లో 'సలార్' విడుదల అవుతుండగా.. 1530 షోలకు ఏర్పాట్లు జరిగాయి. ప్రీ రిలీజ్ బిజినెస్ విషయంలో రెండు సినిమాలు పోటాపోటీగా ముందుకెళ్తున్నాయి.

# అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులకు గుర్తుకు వస్తున్న బాధ్యతలు
- అక్రమ నిర్మాణాలపై చర్యలకు సిద్ధమవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మర్చిపోయిన డ్యూటీ ఇప్పుడు చేస్తున్నారా.?





**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** బిఆర్ఎస్ ప్రభుత్వంలో భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డ మున్సిపల్ ఉన్నత అధికారులకు కాంగ్రెస్ గవర్నమెంట్ లో బాధ్యతలు గుర్తుకొస్తున్నాయి. ఎక్కడ వీళ్ళ అవినీతి, అక్రమాలు బయటపడతాయో అన్న ఆందోళనలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నారు. 10 సంవత్సరాలుగా భారీగా తిన్న అక్రమ సొమ్ము ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీ దాడుల్లో తమకు నష్టం కలుగుతుందన్న ముందస్తు జాగ్రత్త






అక్రమ నిర్మాణాలకుల్చివేతలకు చర్యలు తీసుకుంటున్నారు. మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీలో విచ్చలవిడిగా వెలుస్తున్న అక్రమ కట్టడాలపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కొరడా ఝుళిపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, సెట్ బ్యాక్ లు కూడా లేకుండా కడుతున్న బిల్డర్లకు గతంలోనే హెచ్చరికలు జారీ చేసినా అధికారుల మాటలు ఎవరూ లెక్కచేయకుండా నిర్మాణాలు ఆపక పోవడంతో అధికారులకు ఇప్పుడు బాధ్యతలు గుర్తుకు వచ్చాయి మంగళవారం టీపీఎస్ సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇప్పటికే పలువురికి నోటీసులు కూడా ఇచ్చామని త్వరలోనే మరిన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేయనున్నట్లు టీపీఎస్ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి జోనల్ కార్యాలయంలో శేరిలింగంపల్లి జోనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అక్రమ కట్టడాలను కూల్చివేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. గతంలో అనేక ఆక్రమ నిర్మాణాలపై నోరు మెదపని జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఇప్పుడు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని చెప్పడం విడ్డూరంగా మారింది. పలు జోన్ లలో జోనల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన శ్రీనివాసరెడ్డి పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ అధికారి అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహించారని ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకో లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు జోనల్ కమిషనర్ కు బాధ్యతలు గుర్తుకు రావడం రేవంత్ రెడ్డి మహిమనే అయి ఉండొచ్చని చర్చ జరుగుతోంది.

# చైనాలో భారీ భూకంపం..

## - 116 మంది మృతి



**బీజింగ్ (ప్రశ్న న్యూస్):** భారీ భూకంపంతో చైనా వణికిపోయింది. భూకంప తీవ్రతతో వాయవ్య చైనాలో పెద్ద సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యాయి. దీంతో 116 మంది మరణించారు. 400 మందికిపైగా గాయపడ్డారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత వాయవ్య చైనాలోని గన్సు కింగ్హై ప్రావిన్సులలో భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై దీనితీవ్రత 6.2గా నమోదయింది. భూ అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులు కదలికలు సంభవించాయని, గన్సు ప్రావిన్సులోని లాన్జ్హౌకు 102 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని చైనీస్ మీడియా తెలిపింది. అర్ధరాత్రివేళ భూకంపం రావడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప తీవ్రతకు పలు భవనాలు నేలమట్టమయ్యాయి. దీంతో భారీ నష్టం సంభవించింది. మంగళవారం తెల్లవారుజున అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నది. నేలకూలిన భవనాలకుసంబంధించినఫొటోలు,వీడియోలుస్థానికసోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి

# జ్ఞానవాపి కేసులో ముస్లింల పిటీషన్లను తోసిపుచ్చింది అలహాబాద్ హైకోర్టు



**అలహాబాద్ (ప్రశ్న న్యూస్) :** జ్ఞానవాపి మసీదు కేసు లో ముస్లింలు దాఖలు చేసిన పిటీషన్లను అలహాబాద్ హైకోర్టు తోసిపుచ్చింది. ముస్లింలు దాఖలు చేసుకున్న అయిదు పిటీషన్లను కోర్టు కొట్టిపారవేసింది. ఈ కేసులో ఆరు నెలల్లోనే విచారణను పూర్తి చేయాలని వారణాసి కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జ్ఞానవాపి మసీదులో పూజలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించాలంటూ హిందువులు పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. ఆ పిటీషన్ ఆధారంగానే ఆ మసీదులో సైంటిఫిక్ సర్వే చేపట్టారు. ఆ నివేదికను కూడా ఇటీవల కోర్టుకు సమర్పించారు. అయితే హిందువుల పిటీషన్లను సవాల్ చేస్తూ ముస్లింలు దాఖలు చేసిన పిటీషన్లను అలహాబాద్ హైకోర్టు ఇవాళ కొట్టిపారేసింది. ముస్లింలు మొత్తం అయిదు పిటీషన్లు దాఖలు చేశారు. సున్ని సెంట్రల్ వక్ఫ్‌బోర్డు, అంజుమన్ ఇంతెజామియా మసీద్ కమిటీ ఆ పిటీషన్లు వేశాయి.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేయాలి

- గతంలో డిమాండ్ చేసి ఇప్పుడు ఎందుకు దూరం
- ప్రభుత్వ తీరుపై అనుమానముందున్న రఘునందన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణ జరపాలని బీజేపీ నేత రఘునందనరావు డిమాండ్ చేశారు. గతంలో దీనిని పరిశీలించి సిబిఐ విచారణ చేయిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కాగ్ నివేదిక అడిగిందని.. మార్చ్ 2023లోనే కాగ్ లేఖ పంపిందని బీజేపీ నేత రఘునందనరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అని భయపడి దీన్ని రాష్ట్ర ప్రభుత్వం దాచి పెట్టిందన్నారు. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు పట్ల తమకు అనుమానాలున్నాయన్నారు. దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కాం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిందన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీబీఐ ఎంక్వైరీ చేయాలని అమిత్ షాకు లేఖ రాశారని.. ఇప్పుడెందుకు కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు రేవంత్ లేఖ రాయట్లేదని ప్రశ్నించారు.

కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ కాదని.. అది ప్రాజెక్ట్‌లో చిన్న భాగమే అని అన్నారు. కాళేశ్వరం పక్కన పెట్టేసి మెడిగడ్డ వరకే చర్చ సాగుతోందన్నారు. ప్రాజెక్ట్ కృంగినప్పుడు మేడిగడ్డ సందర్శనకు వెళ్లిన రాహూల్ గాంధీ కాళేశ్వరం సొమ్మును రికవరీ చేసి .. ప్రజల ఖాతాలో వేస్తామని చెప్పిన మాటేమిటని ప్రశ్నించారు. స్కాం వెనకాల మేఘ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఉందని ఆరోపించారు. ఎల్ అండ్ టీ వరకే కాళేశ్వరం స్కాం పరిమితం చేయాలని చూస్తున్నారన్నారు. మేఘ కంపెనీకి కర్ణాటకలో కొన్ని ప్రాజెక్ట్స్ దక్కాయన్నారు. అక్కడ ప్రభుత్వంలో ఉన్న ఓ ప్రజాప్రతినిధిని మేఘా పెద్దలు కలిసినట్టు సమాచారం ఉందన్నారు. దీంతో మేఘ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అనుమానం కలుగుతోందన్నారు. హైకోర్ట్ జడ్జి విచారణ అనేది కేసును పక్క దారి పాటించడానికి మాత్రమే అని.. దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. మేఘ కరప్షన్ మీద సీబీఐ విచారణకు ఆదేశించాలని రేవంత్ కేంద్రాన్ని కోరాలన్నారు. దానికి సంబంధించిన ఆధారాలు కావాలంటే తాను ఇస్తాను అని బీజేపీ నేత రఘునందనరావు వెల్లడించారు.

# రాజీవ్ గృహకల్ప 191 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి

## - నిజాంపేట్ కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సర్వేనెంబర్ 191 ప్రభుత్వ భూమిలో చేపడుతున్న అక్రమ బహుళ అంతస్తుల భవన నిర్మాణాలపై తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంచంద్రనాయక్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మధర్‌థెరిస్సా వెల్ఫేర్ అసోసియషన్ సభ్యులు, కాలనీవాసులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాంచంద్రనాయక్ ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ 191 ప్రభుత్వ స్థలంలో వేరే చోట గల 84 సర్వేనెంబర్ పేరున తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు స్థానిక ప్రజా ప్రతినిథుల అండదండలతో దర్జాగా పర్మిషన్ లేకుండా అక్రమంగా బహుళ అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నారని కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాదాపు వెయ్యి గజాల స్థలం కబ్జాకు గురైతే రెవెన్యూ అధికారులు ఏ విధంగా జీవో నెం. 58, 59 ల ద్వారా రెగ్యులరైజ్ చేస్తారని, దీనిని బట్టి చూస్తే రెవెన్యూ అధికారులు భారీగానే ముడుపులు అందుకున్నారని రాంచంద్రనాయక్ ఆరోపించారు. ఈ విషయమై గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు గానీ, కమిషనర్ గానీ స్పందించలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో కొందరు బడా నేతల ఒత్తిళ్లకు సదరు కబ్జాదారులకు అక్రమ నిర్మాణాలకు అధికారులు సహకరించడం జరిగిందని, అంతేకాక సమీపంలోని బస్టాండ్‌ను కూడా రాత్రికి రాత్రే పూర్తిగా తొలగించి ఆ కబ్జాదారులు కమర్షియల్ షట్టర్ల భవనాన్ని నిర్మించడం చూస్తే ప్రజా ప్రతినిథులను, అధికారులను ఏ స్థాయిలో వారు మేనేజ్ చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. కావున అధికారులు వెంటనే స్పందించి రాజీవ్‌గృహకల్ప కాలనీలో ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనట్లైతే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రాంచంద్రనాయక్ హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో ఈ విధంగా కబ్జాదారులు రెచ్చిపోయి అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే అధికారులకు, మున్సిపల్ కమిషనర్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎందుకు మొద్దు నిద్రలో ఉంటున్నారో అర్థం కావడం లేదని, వారికి సదరు కబ్జాదారులు ఏమైనా డబ్బులు లంచంగా ఇస్తున్నారా లేక ఇంకేమైనా బహుమతులు ఇచ్చి ప్రలోభాలకు గురి చేస్తున్నారా..? అనే విషయం రాజీవ్ గృహకల్ప కాలనీ వాసులకు అర్థం కావడం లేదన్నారు. కొందరు ప్రజా ప్రతినిథుల అండదండలు చూసుకొని రెచ్చిపోతూ నన్ను ఎవరు ఏం చేయలేరు అన్నట్టుగా ధీమాతో వారు ఉన్నారని, ఈ రాజీవ్ గృహకల్ప బస్టాండ్ విషయమై మదర్ థెరిస్సా కమిటీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రాజీవ్ గృహకల్పకు చెందిన ప్రజలు గతంలో పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఎన్నోసార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేసినా అధికారులు చలించడం లేదని రామచంద్రనాయక్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. లంచాలకు అలవాటు పడే అధికారులు మా నిజాంపేట్ కార్పొరేషన్ కు వద్దంటూ స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాజీవ్ గృహకల్పలో గల ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని, అదేవిధంగా అక్కడ ఉన్న బస్ స్టాప్ ను తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లైతే త్వరలోనే రాజీవ్ గృహకల్ప కాలనీవాసులతో, మదర్ థెరిస్సా కమిటీ సభ్యులతో, వివిధ అసోసియేషన్ల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రామచంద్రనాయక్‌తో పాటు పలువురు హెచ్చరించారు. గతంలో ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీవోలకు ఫిర్యాదు చేయగా నాలుగైదు సార్లు కూల్చివేతలు చేశారన్నారు. ఇప్పటికైనా పర్మిషన్ లేకుండా రాజీవ్ గృహకల్ప ప్రభుత్వ సర్వేనెంబర్ 191 భూమిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తొలగించి, బస్ స్టాప్ ని తొలగించినందుకు కబ్జాదారులపై చర్యలు తీసుకొని అదే స్థలంలో బస్టాప్ నిర్మాణం చేయాలని మదర్ థెరిస్సా వెల్ఫేర్ అసోసియేషన్, వివిధ సంఘాల నాయకులు రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిజాంపేట్ కమిషనర్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, కొందమగండ్ల అమృతయ్య, అంకం సతీష్, రామకృష్ణ, సరిత రెడ్డి, రాణి, చిన్నమ్మి, మదర్ థెరిస్సా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పితాని శ్రీనివాసరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588